జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 113 | హైదరాబాద్, ఫిబ్రవరి 10 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## గులాం నబీకి సెల్యూట్.. మోదీ కన్నీరు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 09, ప్రజాపాలన : ప్రధాని మోదీ రాజ్యసభలో ఇవాళ భావోద్వేగానికి గురయ్యారు. పదవీకాలం ముగిస్తున్న నేతలను ఉద్దేశిస్తూ ఆయన కాసేపు మాట్లాడారు. కాంగ్రెస్ నేత గులాం నబీ ఆజాద్ కూడా రాజ్యసభ పదవీకాలం ముగియనున్నది. ఆజాద్ రిటైర్మెంట్ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. గులాం నబీ నిజమైన స్నేహితుడని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్ సీఎంగా ఆజాద్ ఉన్న సమయంలో ఆయన చేసిన మేలును మరిచిపోనని మోదీ గుర్తు చేశారు. కశ్మీర్‌లో ఉగ్రదాడి జరిగినప్పుడు.. అక్కడ గుజరాతీ పర్యాటకులు చిక్కుకున్నారని, ఆ సమయంలో తాను ఆజాద్ వద్ద సాయం కోరానని, అప్పుడు గులాం నబీ.. తనకు అనుక్షణం వారి గురించి అప్‌డేట్ ఇచ్చారని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. గుజరాతీ పర్యాటకులను ఆజాద్ రక్షించినట్లు పేర్కొన్న మోదీ కొన్ని క్షణాల పాటు దుఖ్ఖాన్ని ఆపుకునే ప్రయత్నించారు. స్వంత కుటుంబీకుల కోసం తాపత్రయం పడిన రీతిలో స్పందించారన్నారు. ఆజాద్ చేసిన సహాయాన్ని గుర్తుచేస్తూ.. ఆయనకు సెల్యూట్ చేశారు. ఉన్నత పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ గులాం నబీ నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. గులాం నబీ తనకు చాన్నాళ్ల నుంచి తెలుసు అని, ఒకే సారి సీఎంలుగా పనిచేశామని, గార్డెనింగ్‌లో ఆయనకు మంచి పట్టు ఉందన్నారు. దివంగత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతోనూ తనకు మంచి సంబంధాలు ఉన్నాయని మోదీ గుర్తు చేశారు.

## తెలంగాణలో రాజన్న రాజ్యం తెస్తా...! షర్మిల

### సీమాంధ్ర పెత్తనం తెస్తానంటే మానుకోట ఘటనలు మళ్ళీ పునరావృతం అవుతాయంటున్న ఉద్యమకారులు....

హైదరాబాద్,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల తెలంగాణాలో కొత్త పార్టీ పెట్టడానికి శ్రీకారం చుట్టారు. తండ్రి పేరు మీదనే కలిసొచ్చేలాగా.. వైఎస్ఆర్‌టిపిగా పార్టీకి పేరు పెట్టబోతున్నారు. ఇలా ఆమె పార్టీ పెట్టడంపై అన్న జగన్‌కి పోటీ వస్తుందేమోనన్న సందేహాలు చాలామందికి వస్తున్నాయి. అయితే ఆమె మాత్రం.. 'అన్న జగన్‌కూ.. నాకు ఎటువంటి పోటీ ఉండదని అన్నారు. ఎవరి పార్టీ కోసం వారు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. అలాగే అన్న ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో ఉంటే.. నేను తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఉండబోతున్నట్లు తెలిపారు'. పార్టీ జెండాను కూడా చేవెళ్లలో



ప్రారంభించబోతున్నట్లు మీడియా ద్వారా వెల్లడించారు.వైఎస్సార్‌సిపికి తోకపార్టీగా వైఎస్సార్‌టిపి ఉండబోదని షర్మిలా అభిమాని రాఘవరెడ్డి అన్నారు. అవసరమైతే.. తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన నీళ్లు.. నిధుల కోసం.. ఆంధ్ర సిఎం జగన్‌తో కూడా తలపడనున్నట్లు తెలిపారు.

## కొత్త పార్టీ పెడితే పుట్టగతులు ఉండవు: మంత్రి కమలాకర్



కరీంనగర్: రాష్ట్రంలో ఎవరైనా కొత్త పార్టీ పెడితే వారికి పుట్టగతులు ఉండవని పౌరసరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ టీఆర్ఎస్‌ను వీడి కొత్తగా పార్టీ పెడతారనే వార్తలు వచ్చాయి. అయితే కొత్త పార్టీ పెట్టిన వారికి పుట్టగతులు ఉండవని ఈటలను ఉద్దేశించి మంత్రి గంగుల పరోక్ష వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో టీఆర్ఎస్ ఉండగా మరో పార్టీకి అవకాశమే లేదని మంత్రి కమలాకర్ పేర్కొన్నారు. అలాగే టీఆర్ఎస్‌లో ధిక్కార స్వరానికి చోటు కూడా లేదని గంగుల కమలాకర్ తెలిపారు. గంగుల వ్యాఖ్యలతో మరోసారి ఇద్దరి మధ్య ఉన్న విబేధాలు బయటపడ్డాయని నాయకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ జిల్లాలో చక్రం తిప్పినా, ఇప్పుడాయన తన సెగ్మెంట్ హుజురాబాద్‌కే పరిమితమయ్యారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో పర్యటనలు మానేశారు. జిల్లా నుంచి ఈసారి కేబినెట్ బెర్త్ సంపాదించుకున్న మంత్రి గంగుల కమలాకర్‌తో తనకు సఖ్యత లేదన్నది అందరికి తెలుసని నాయకులు పేర్కొంటున్నారు. ఎవరికివారే తమ పరిధిలో ఉంటూ తమ పరిధిలోకి వేరే వారికి సంబంధం లేకుండా పనులు చేసుకుంటున్నారు.

## మే 17 నుంచి 26 వరకు పదో తరగతి పరీక్షలు



హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యా శాఖ మంగళవారం విడుదల చేసింది. కరోనా నేపథ్యంలో ఈ ఏడాది పూర్తి విద్యా సంవత్సరం సాధ్యపడనందున కేవలం ఆరు పేపర్లకు మాత్రమే పరీక్షలు నిర్వహించనున్న టీఎస్ ఎస్ఎస్‌సీ బోర్డు వెల్లడించింది. మే 17 నుంచి 26 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు పేర్కొంది. పరీక్షా సమయం ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు ఉంటుందని తెలిపింది.



## షర్మిల.. కేసీఆర్ వదిలిన బాణం: రేవంత్‌రెడ్డి

నాగర్‌కర్నూల్: వైఎస్.షర్మిల కొత్త పార్టీపై కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి స్పందించారు. షర్మిల జగనన్న వదిలిన బాణం కాదని.. కేసీఆర్ మళ్లీ సీఎం కారు కాబట్టే.. కాంగ్రెస్‌ని దెబ్బతీయడానికి కేసీఆర్ వదిలిన బాణం అని అన్నారు. ప్రపంచ నలుమూలలా వైఎస్ అభిమానులు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ సీఎంగా వైఎస్ జనరంజక పాలన అందించారని గుర్తుచేశారు. రాష్ట్రం తెచ్చుకుంది తెలంగాణ బిడ్డలు రాజ్యం ఏలాలని.. అంతేకానీ రాజన్నబిడ్డలు రాజ్యం ఏలాలని కాదని వ్యాఖ్యానించారు. కృష్ణా జలాలపై షర్మిల వైఖరేంటో చెప్పాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు



ఆదిలాబాద్: సీఎం కేసీఆర్‌పై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు. 'సీఎం కుర్చీని చెప్పుతో పోల్చిన కేసీఆర్‌ను ఏ చెప్పుతో కొట్టాలి. సీఎం పదవి నీ అయ్యదో, వారసత్వంగా వచ్చిందో కాదు. సీఎం పదవిని ఎడమ కాలి చెప్పుతో పోల్చారంటే.. కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం మీద గౌరవం లేదు. కేసీఆర్‌కు దమ్ముంటే ఆ పదవికి రాజీనామా చేసి మాట్లాడాలి. ఢిల్లీ వెళ్లొచ్చిన తర్వాత యూటర్న్ తీసుకోవడంలో ఆంతర్యమేంటి?' అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు.

## కేసీఆర్‌ది అంతా ఓ డ్రామా: షబ్బీర్ అలీ




హైదరాబాద్: సీఎం కేసీఆర్ మాట్లాడేదంతా ఓ డ్రామా అని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ విమర్శించారు. ప్రజలకు అబద్దాలు చెప్పడంలో సీఎం కేసీఆర్ గిన్నిస్ రికార్డ్‌కు ఎక్కాలని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు ప్రజలు చెప్పుతోనే సమాధానం ఇవ్వాలని షబ్బీర్ అన్నారు. వచ్చే ఎన్నికలలో కేసీఆర్‌కు ప్రజలు ఓట్లతోనే సమాధానం చెప్పాలని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

## వారానికి 4 రోజులే పనిదినాలు: కేంద్రం ప్రతిపాదన



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :రాబోయే రోజుల్లో పని దినాలు నాలుగు రోజులకే చేరుకోనున్నాయా అంటే కేంద్ర ప్రభుత్వం నుంచి అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. నూతనంగా తీసుకువస్తున్న కార్మిక చట్టాల్లో ఈ అంశాన్ని పొందుపర్చినట్లు కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర సోమవారం ప్రకటించారు. ఈ కొత్త నియమం ప్రకారం.. వారంలో నాలుగు రోజుల పని దినాలను మొత్తంగా 48 గంటల పరిమితికి మించకుండా అమలు చేసుకునే వీలును కల్పించనున్నారు. ఇది మూడు రకాలుగా ఉండబోతోంది. వారంలో నాలుగు రోజుల పని దినాలైతే 12 గంటల పరిమితితో అమలు చేయవచ్చు, ఐదు రోజుల పని దినాలు అయితే 10 గంటల పరిమితితో అమలు చేసుకోవచ్చు, ఇక ఆరు రోజుల పని దినాలు అయితే 8 గంటల పరిమితి అమలు చేయవచ్చు. ప్రస్తుతం దేశంలోని చాలా కంపెనీల్లో ఐదు రోజుల పని దినాలు అమలులో ఉన్నాయి. ఈ చట్టం అమలులోకి వస్తే నాలుగు రోజుల పని దినాలకు మార్పులు చేసుకోవచ్చు. అయితే ఈ మార్పు అనేది తప్పనిసరి కాదని, యాజమాన్యాల, కార్మికుల ఇష్టాల మేరకే అమలు చేసుకోవచ్చని అపూర్వ చంద్ర పేర్కొన్నారు.అపూర్వ చంద్ర సోమవారం మీడియాతో మాట్లాడుతూ "ఇండియాలో పని విధానంలో మార్పులు తీసుకువచ్చేందుకు ఈ ప్రతిపాదనలు చేశాం. అయితే బిల్లు రూపకల్పన ఇంకా పూర్తి కాలేదు. త్వరలోనే దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేస్తాం. నియమాల రూపకల్పనలో ఎక్కువ మంది సూచనలు తీసుకుంటున్నాం.

మిగతా 2లో..





## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**జిల్లా యువజన కాంగ్రెస్**
**ప్రధాన కార్యదర్శి జొన్నల రవిశంకర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 ( ప్రజాపాలన ) : రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జొన్నల రవిశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సమస్యలపై పార్లమెంట్ ముట్టడిలో భాగంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులను ఇబ్బందులకు గురిచేసినట్లు ఏ ప్రభుత్వం కూడా చరిత్రలో ఇప్పటి వరకు లేదని వివరించారు. రైతులకు కావలసింది గిట్టుబాటు ధర అని గుర్తు చేశారు. రైతు క్షేమమే ప్రజా క్షేమంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్, కొడంగల్ నియోజకవర్గాల అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ జగన్, షోయబ్, రామకృష్ణారెడ్డి, జర్పుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నిరుపేదల పెన్నిధి మన సీఎం



బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ కార్పోరేషన్ లోని అల్మాస్ గూడ 3వ డివిజన్ సి వై ఆర్ కాలనీలో నివసిస్తున్న ఎన్. హేమలత అనారోగ్యంతో (నిమ్స్ హాస్పిటల్ ) చికిత్సకు 8 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. నిరుపేద కుటుంబం కావున మన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని కలవగా ఆమె స్పందించి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 4 లక్షల చెక్కును నిమ్స్ లో చికిత్స పొందుతున్న హేమలత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చప్పిడి సంతోష్ రెడ్డి, కుంచా నాగేందర్ గౌడ్, రామిడి తుఫాన్ రెడ్డి, పగడాల మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలంభిషేకం

**జగిత్యాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**
**రూ.10 కోట్ల నిధులు కేటాయించడంపట్ల హర్షం**



జగిత్యాల, ఫిబ్రవరి 09 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలంభిషేకం చేశారు. వసంతసురేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫిబ్రవరి 07 ఆదివారం రోజున జడ్పీ చైర్మన్ లతో నిర్వహించిన సమావేశంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానిక సంస్థలను బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ మండల, జిల్లా పరిషత్ లను క్రియాశీలక చేసే దిశగా ప్రభుత్వ కార్యాచరణ ఉంటుందని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం పెంచే విధంగా నిర్ణయం తీసుకోవడం,ప్రతి జిల్లా పరిషత్ 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరుగుతుందని నిర్ణయించడంపట్ల జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ మరియు జిల్లా ప్రాదేశిక సభ్యులు హర్షం వ్యక్తంచెస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు కటిపెల్లి రాధ, కంటం భారతి, గోస్కుల జలేందర్, జాదవ్ అశ్విని, నాగం భూమయ్య, పునుగోటి ప్రశాంతి, బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, బొడ్డు సుధా రాణి, మేడిపల్లి మనోహర్ రెడ్డి, కొండపల్కుల రామ్మోహన్ రావు, సంగెపు మహేష్, సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఓ ఎస్ డి

జన్నారం , పిబ్రవరి 09, ప్రజాపాలన :మంగళవారం జన్నారం పోలీస్ స్టేషన్ ను ఓ ఎస్ డి శరత్ పవర్ తనిఖీ చేశారు. సెంట్రీ డ్యూటీ పోస్టులను పరిశీలించారు. అదేవిదంగా దళం కదలికలను జియోగ్రాఫికల్ పోలీసులకు కొన్ని సూచనలు చేశారు ఈ సందర్భంగా పలు రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. ఆయన వెంట లక్షట్ పేట సిఐ నారాయణ నాయక్ ఉన్నారు.



# రియల్ ఎస్టేట్ గా మారుతున్న ప్రభుత్వ స్థలాలపై దర్యాప్తు జరపాలి:సీపీఎం డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రజా పాలన : పాత కొత్తగూడెం లో ఉన్న ఖాళీ స్థలాలను అర్హత కలిగిన పేదలకు వెంటనే పంచాలని లేకుంటే సీపీఎం అధ్వర్యంలో పేదలతో అక్రమిస్తమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ అన్నారు.సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిదులు పాత కొత్తగూడెం లో ఉన్న స్తలాలను పరిశీలించడం జరిగింది. సర్వే లో అనేక విశయాలు బయట పడ్డాయని అన్నారు ఖాళీ స్థలాలో అర్హత లేని వారు కూడా ఆక్రమించి ఉన్నారని , రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిందనీ , కండ బలం, అండ బలం ఉన్నవారు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. 2008 సంత్సరంలో సీపీఎం పార్టీ పోరట ఫలితంగా 850 మందికి పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందనీఅన్నారు. ఆనాడు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం కావడం వల్ల ప్రజలు ఇండ్లు కట్టుకోలేదనీ అన్నారు. అట్టి ఖాళీ గా స్థలాలు 300 ఉన్నాయని %వీ=ా% కూడా పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగిందని అన్నారు. అట్టి 300 స్థలాల ను ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆలస్యం అయితే అదే స్థలాలు రియల్ ఎస్టేట్ గా మార్చి అమ్మలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం, కలెక్టర్, %వీ=ా% వెంటనే సమగ్ర దర్యాప్తు జరపి పేదలకు అట్టి స్థలాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఎం పార్టీ అధ్వర్యంలో పేదలతో ఆక్రమణ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి భూక్యా రమేష్, జిల్లా కమిటి సభ్యులు లిక్కి బాలరాజు, జనుమల నగేష్, సందకురీ లక్ష్మి, వీరన్న, నంది పాటి రవేష్, జలాళ్, కోలిపక వేంకటేశ్వర్లు, బాసు జయశ్రీ, వెంకటయ్య తదితరుల పాల్గోన్నారు.

# క్రీడలతో ఆరోగ్యం పదిలం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 ( ప్రజాపాలన ) : క్రీడలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హితవు పలికారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జైదుపల్లి హన్మంతురెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత ప్రతిభను గుర్తించాలని మన మాజీ ఎంపి ఎంఎల్సీ కవిత ఆదేశం మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించటం సంతోషకరమన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని మిగతా అన్ని ఆటలను ప్రోత్సహించాలని కోరారు. ఈ ఆటల్లో వికారాబాద్ టీం మంచి ప్రతిభను కనబర్చి విజయం సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. క్రీడల వల్ల ఒక జట్టుగా కలసి పనిచేయడం, నాయకత్వం వహించడం, గెలుపు కోసం కృషి చేయడం వంటి లక్షణాలు సహజ సిద్ధంగానే పరిణతిని పెంచుతాయన్నారు. ఈ రోజుల్లో క్రీడలకు, ఆటలకు పిల్లలు, యువత దూరమవుతున్నారని దీనివల్ల కొందరు బాల్యంలోనే స్థూలకాయం బారిన పడటం, రోగనిరోధక శక్తి నశించి, తరచు అనారోగ్యాలకు గురవటం జరుగుతుంది అన్నారు. ఆటలు ఆడే వారికన్నా టీవీల్లో వచ్చే క్రికెట్ మ్యాచ్‌లు, టెన్నిస్ మ్యాచ్‌లు, ఫుట్‌బాల్ మ్యాచ్‌లు చూసే పిల్లలు, యువత ఎక్కువవుతున్నారని పేర్కొన్నారు. ఆటల వల్ల శరీరం చురుగ్గా ఉంటుందని ఆటల్లోని సహజ వ్యాయామం వల్ల శరీరం ఎదిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. మనిషి శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. వీలైనంత వరకు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ఈ నెల ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఎంపి సంతోష్ కుమార్ తలపెట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు పెద్ది పుణ్యవతి అంజన్న, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అనిల్, శ్రీకాంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, ఆర్. నర్సింలు, పట్టణ కోశాధికారి మాలె లక్ష్మణ్, కడియాల వేణుగోపాల్ ముదిరాజ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ జడ్పిటిసి ముత్తాహార్ షరీఫ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కరోనా కలకలం

**ఇద్దరు వైద్యులకు, ఆరుగురు సిబ్బందికి, మరొకరికి కోవిడ్ 19**

09 ఫిబ్రవరి, ప్రజాపాలన, క్యాతన్పల్లి :మందమర్రి ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కరోనా కలకలం రేపింది. వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు కార్మిక, కార్మికేతర ప్రజల్లో కోవిడ్ 19 కరోనా వైరస్ చాపకింద నీరులా వైద్యులకు చేరడం ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తుంది. వివరాల్లోకి వెళ్తే 2020 మార్చి నెలలో కరోనా వైరస్ వలన జనతా కర్ఫ్యూ లాక్ డౌన్ విధించడం విధితమే. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అవసరాల నిమిత్తం సడలింపులతో వెసులుబాటు కల్పించింది. నేటికి కరోనా నిబంధనలను పాటించే విధంగా ఉత్తర్వులను అధికారులు, ప్రజలకు తెలియజేస్తూనే ఉంది. నిరంతరం ఆరోగ్య భద్రతను ఏరియా ఆసుపత్రిలో ప్రతి రోజు కోవిడ్ నిబంధనలకు అనుకూలంగా సింగరేణి కార్మికులకు, వైద్యులకు ఎప్పటికప్పుడు కోవిడ్ 19 పరీక్షలు నిర్వహిస్తుంటారు. అడపాదడపా కోవిడ్ పాజిటివ్ కేసులు వచ్చినప్పటికి తగిన జాగ్రత్తలు సూచించడంతో పాటు సరైన వైద్యాన్ని అందించేందుకు వైద్యుల కృషి ఎనలేనిదని చెప్పవచ్చు. ఏరియా ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులకు, ఆరుగురు సిబ్బందితో పాటు సిబ్బంది తో పాటు కుటుంబ సభ్యుడికి రావడం మరో మారు కరోనా పంజా తెరపైకి రావడం ప్రజలను, వైద్యులను, సిబ్బందిని ఆందోళనకు గురిచేస్తుందని చెప్పవచ్చు విషయం తెలిసిన పట్టణ ప్రజలు ఆందోళనకు గురౌతూనే ప్రాణాలు పోసే ఇరువురి వైద్యులకు కరోనా సోకడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

## విరిగిపడ్డ గ్లేసియర్.. శాటిలైట్ ఫోటోలు రిలీజ్





డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో గ్లేసియర్ విరిగిపడ్డ ఘటన తెలిసిందే. ఆ హిమనీనదం విరిగిపడడం వల్లే దౌలీగంగా నదిలో వరద పోటెత్తింది. అయితే గ్లేసియర్ కూలిన ఘటనకు సంబంధించిన శాటిలైట్ ఫోటోలను రిలీజ్ చేశారు. ప్లానెట్ ల్యాబ్స్ తీసిన శాటిలైట్ ఫోటోలను ఓ మీడియా సంస్థ ప్రచురించింది. ఘటన జరిగిన దాని కన్నా ఒక రోజు ముందు.. అంటే ఫిబ్రవరి ఆరో తేదీన తీసిన ఓ ఇమేజ్ ఉంది. ఆ తర్వాత రోజు ఫిబ్రవరి 7వ తేదీన.. గ్లేసియర్ కూలిన తర్వాత తీసిన ఫోటో కూడా ఉన్నది. ఆరో తేదీన తీసిన ఫోటోలో.. కొండలపై మంచుగడ్డలు కనిపించాయి. అవన్నీ స్థిరంగా ఉన్నట్లు ఆ ఫోటోలో ఉన్నది. అయితే ఏడో తేదీన తీసిన ఫోటోలో.. మంచుగడ్డ ఊడిపోయినట్లు ఉన్నది. ఘటన జరిగిన కొన్ని క్షణాలకు తీసిన ఫోటోలో.. నది నుంచి దుమ్ము లేసిన దృశ్యాలు రెండవ ఫోటోలో ఉన్నాయి. గ్లేసియర్ బస్ట్ వల్ల వచ్చిన ఉప్పెనతో రెండు పవర్ ప్రాజెక్టులు ధ్వంసం అయ్యాయి. 20 మంది మృతిచెందారు. ఇంకా 200 మంది ఆచూకీ చిక్కలేదు.

## మే 17 నుంచి 26 వరకు పదో తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షల షెడ్యూల్ వివరాలు..
మే 17న తెలుగు
మే 18న హిందీ
మే 19న ఇంగ్లీష్
మే 20న మ్యాథ్స్
మే 21న సైన్స్
మే 22న సోషల్ పరీక్షలు జరుగుతాయని ఎస్ఎస్సీ బోర్డు పేర్కొంది.

## తేదేపా సీనియర్ నాయకుడు మృతి



జన్నారం ఫిబ్రవరి 9 ప్రజా పాలన : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తెలుగు దేశం సీనియర్ నాయకుడు కమ్మల ఆశయ పటేల్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో మృతుడు పోలీస్ పటేల్ గాను గ్రామంలో పనిచేశారని తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు భార్య ఉన్నారు. కమ్మలు ఆశ పటేల్ మృతి పార్టీకి తీరని లోటని మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజేశ్వర్ తెలిపారు.

## పంటల నమోదు యొక్క ఆవశ్యకత గురించి సదస్సు




జన్నారం ఫిబ్రవరి 9 ప్రజా పాలన :మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రైతు వేదిక ద్వారా రైతులకు పంటల నమోదు యొక్క ఆవశ్యకత గూర్చి రైతులకు సదస్సును ఏర్పాటు చేయడమైనది. వివిధ పంటల సాగు మరియు వ్యవసాయ శాఖ పథకాలపై సింగరాయ పేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాయి అవగాహన కల్పించడం జరిగిందని వ్యవసాయ అధికారి సంగీత తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జాడీ గంగాధర్ అలుగునూర్ సులోచన రవి ఎంపీటీసీలు దర్శనాల వెంకట స్వామి హనుమంతరావు అమ్మ రైతు కోఆర్డినేటర్ పల్లె రాజన్న దాసరి రమేష్ రైతులు పాల్గొన్నారు.

## వారానికి 4 రోజులే పనిదినాలు: కేంద్రం ప్రతిపాదన

(మొదటి పేజీ తరువాయి)

వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాలు, వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు సామాజిక భద్రత అనే నాలుగు ప్రధాన అంశాలతో ప్రస్తుత నియమాలను రూపొందిస్తున్నాం. దీనిపై ఈ జూన్‌లో ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తీసుకువస్తాం. అసంఘటిత కార్మికులు, రోజువారి కూలీలు, వలస కూలీలతో పాటు ఇతర వర్కర్ల రిజిస్ట్రేషన్‌కు ఇది తోడ్పడుతుంది. ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్నవారికి ఏదైనా ప్రమాదం జరిగితే ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన కింద తగిన సదుపాయాలు కల్పిస్తాం" అని అన్నారు.



## క్రీడాకారులకు టీ-శర్ట్స్ అందజేషిన వరుణ్ కుమార్

సారంగాపూర్, ఫిబ్రవరి 09 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల్ అర్పపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడాకారులకు టి-షర్ట్స్ దుస్తువులను సారంగాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు జిల్లా దిశ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వరుణ్ కుమార్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రీడలు అన్నా క్రీడకారులు అన్నా ప్రత్యేక అభిమానంతో క్రీడకారులను ప్రోత్సాహించడంలో ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ మురళి తిరుపతి మహేందర్ దీటి వెంకటేష్ పాల్గొన్నారు.

## 45 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి నివేదికను అమలు చేయాలి:ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 ( ప్రజాపాలన ) : 45 శాతం ఫిట్మెంట్ తో వేతన స్కేళ్ళను రూపొందించి పిఆర్సి నివేదికను వెంటనే అమలుపరచాలని ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డిఒ కార్యాలయం ముందు భాగంలో జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పిఆర్టియు టిఎస్ సంఘం సభ్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకటి జూలై 2018 నుండి బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు యాజమాన్యాల వారీగా ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పదోన్నతులు, బదిలీలు కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత కరెంట్ ను అందిస్తూ కంప్యూటర్ విద్యను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యమానికి అనమతులు మంజూరు చేయాలని వివరించారు. పిఆర్సి కమిటీ ప్రతిపాదించిన విధంగా హెల్త్ కార్డుల నిర్వహణకు ఉపాధ్యాయుల నుండి ప్రీమియం తీసుకుని మెరుగైన వైద్యం అందించాలి. నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రాలకు 20 శాతం హెచ్ఆర్ఎ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

## ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం:మల్లాపూర్ ఎస్సై రవీందర్



మల్లాపూర్, ఫిబ్రవరి 09 ( ప్రజాపాలన ): మల్లాపూర్ మండలం ఓబులాపురం గ్రామంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల వ్యవస్థ ఉండాలనే ఆదేశానుసారంతో మల్లాపూర్ ఎస్సై రవీందర్ గ్రామ ప్రజలతో అవగాహన కల్పించారు. మల్లాపూర్ మండలం లోని ఓబులాపూర్, రేగుంట, ముత్యంపేట్, గొరెపల్లి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ, సీసీ కెమెరాలు వచ్చాక నేరాలు అదుపు లోకి వచ్చాయి. ఎవరైనా నేరాలు చేయడానికి జంకుతున్నారు. అంటూ ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని ప్రజలకు వివరించి తమ నివాసాలు, వ్యాపార కేంద్రాలలో వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల ముఖ్య కూడల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతల సహకారం అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ముందుకు రావాలని ఎస్సై కోరారు.

## వినియోగ దారుల పరిష్కార వేదిక




మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన : సబ్ డివిజన్ పరిధిలోని మధిర,ఎర్రుపాలెం,బోనకల్లు మండలాల పరిధిలోని విద్యుత్ సరఫరా మరియు రెవెన్యూ సంభధిత సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేధిక మధిర కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసినారు. ఈ పరిష్కార వేదిక మధిర పట్టణ సెక్షన్ నుండి 2 , మధిర రూరల్ సెక్షన్ నుండి 7 మరియు బోనకల్లు నుండి 3 పిర్యాదులు చేసినారు. వచ్చిన పిర్యాదు లలో బిల్లింగ్ సమస్యలు, లూజ్ లైన్స్, లోవోల్టేజి సమస్యల పరిష్కారం కోసం పిర్యాదులు చేసినారు. ఈ కార్యక్రమమునకు వరంగల్ నుండి %జ+=ఖీ% టెక్నికల్ మెంబర్ %ఖ% తిరుమల రావు, మెంబర్ ఆఫ్ ఫైనాన్స్ %=%చరణ్ దాస్ గారు పాల్గొన్నారు. వీరితో పాటు వైరా %ణజు దీ% శ్రీనివాస రావు, మధిర సబ్ డివిజన్ %ూణజు జీ% పురుషోత్తం, మధిర,మధిర రూరల్ ,ఎర్రుపాలెం,బోనకల్లు సెక్షన్ %ూజు% లు శరత్ కుమార్, నాగేశ్వరరావు,నాగరాజు, సతీష్ మరియు సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మిక సమస్యలపై ఆందోళనలు రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రజా పాలన :సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ %ాజజఔఖ. × ఖీ ఖ%. రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో రీజియన్ సదస్సు జరిగింది ఈ సదస్సులో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు %ూా%.వెంకన్న %× ఖీ ు ఖ%. రాష్ట్ర అధ్యక్షులు %ణ%. ప్రసాద్ లు మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తిలో సింగరేణి లాభాల్లో పర్మనెంట్ కార్మికులు 42 వేల మంది ఉంటే కాంట్రాక్ట్ కార్మికులు 27 వేల పైచిలుకు కార్మికులు నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్నారని ఒక పరమ నేంట్ కార్మికుని జీతంతో పది మంది కాంట్రాక్ట్ కార్మికులు అందువల్లనే సింగరేణిలో లాభాలు వచ్చాయని ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్ట్ కార్మికులకు 10,000 వెలుఇస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు లేవని రాష్ట్ర ముఖ్య మంత్రి రెండోసారి అధికారంలోకి వచ్చిన ఈ కార్మికులకు జీతాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు కనీస వేతనం 21,000 వేలరూపాయల జీతం ఉండాలని సింగరేణిలో హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఉన్నారు వారి హామీ ప్రకారం సింగరేణిలో కాంట్రాక్ట కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు కోల్ ట్రాన్స్పోర్టు, లోడింగ్ లోడింగ్, సులబ్, తోటమాలి కార్మికులకు కు %జవీూఖీ% కనిసవేతనాలు అమలు చేయాలని పై సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా గా మార్చి 1 నుండి 15 వరకు పోరుగర్జన జాత నిర్వహిస్తున్నామని యూనియన్లకు అతీతంగా కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు %చీ%.సంజీవ్, %ాఖ%. యాకుబ్ షా వలీ.జిల్లా కోశాధికారి రవెుష్. ఉపాధ్యక్షులు, ర్. మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు %ూ%, వెంకన్న, పెద్ద బోయిన సతీష్ చంద్ర శేఖర్, అశోక్, పుష్పరాజ్, సాంబ, కృష్ణ,నర్సిమ,మరియమ్మ, రాధ,సంధ్య,లక్ష్మి, చంద్రయ్య.

## ప్రతి పంచాయతీకీ 1000 మొక్కలు నాటాలి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రజాపాలన: తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మన తెలంగాణ రాష్ట్రం లో కోటి మొక్కలు వేయటానికి ప్రభుత్వం నడుం బిగించిందని దానిలో భాగంగా మన అశ్వారావుపేట మండలం లోని 30 పంచాయతీల మొత్తం మీద పంచాయతీ కి 1000మొక్కలు చొప్పున 30000వేల మొక్కలు వేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ మొక్కల పెంపకం గురించి వేసే విధానాల గురించి అశ్వారావుపేట నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి అధ్యక్షతన ఈ రోజు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్ లతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామంలో తప్పని సరిగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్కని తప్పని సరిగా జాగ్రత్తగా కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరుడి భాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్నంశెట్టీ వరలక్ష్మి, తహశీల్దార్ చల్లా ప్రసాద్ , ఫారెస్ట్ రేంజర్ అబ్దుల్ రెహ్మాన్ , %ఎంశీ జూ%. విజయ , %ఎజూశీ% సీత రామరాజు ,%ఖుజూశీ% శ్రీనివాస్ , అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా నిరాహార దీక్ష...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ప్రజాపాలన : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల ఢిల్లీలో రైతు 75 రోజుల నుండి చేస్తున్నటువంటి పోరాటానికి మద్దతుగా మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. దీక్షను తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భానోత్ ధర్మ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం కాకుండారైతుల పై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 3 వ్యవసాయ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దీక్ష చేపట్టడం జరిగింది .. వారికి అభినందనలు తెలియజేశారు. ఈ దీక్షకు మద్దతుగా సిపిఐ మండల నాయకులు నాగుల్ మీరా.. సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గోపాల్ రావు.. ఓ పి డి ఆర్ జిల్లా నాయకులు బచ్చుల లక్ష్మయ్య ఎల్ హెచ్ పి ఎస్ మరియు పి ఎస్ ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.. ఈ దీక్షలో ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి పవన్ కుమార్ బోడ అభిమిత్ర మండల నాయకులు ధర్మ శేషు.. ప్రభాకర్.. శివ.. పవన్ .. సిద్ధార్థ్.. కార్తీక్.. తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగావైద్య శిభిరాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ వసంత, ఎస్పీ సింధుశర్మ

**మానవ సంపదను కాపాడుకోవడమే ముఖ్య ఉద్దేశ్యం - స్నేహాలత**



జగిత్యాల, ఫిబ్రవరి 09 (ప్రజాపాలన):జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో ఎల్.ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ మరియు ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఎస్పీ సింధుశర్మ ప్రారంభించారు. కొప్పుల ఛారిటబుల్ ట్రస్టు ఛైర్ పర్సన్ కొప్పుల స్నేహలత ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమే మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆరోగ్యంగా బాగుంటేనే సమాజం బాగుంటుందనిమహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సరైన సమయంలో వైద్యం అందించినట్లయితే ఆయుష్షు పెరుగుతుందని పేర్కొన్నారు.అన్నింటికన్నా మానవ సంపద అన్నది చాల విలువైందనిఆర్థికంగా ఎంత సంపాదించినప్పటికీ ఆరోగ్యం బాగా లేకపోతే వృధా మనం రోగులను గుర్తించి రోగ నిర్ధారణ పరీక్షలు చేసి వైద్యం అందించినట్లయితే వారికి ఆయుష్షు పెరుగుతుందని సలహాలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో డీసీఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి జడ్పీటీసీ బత్తిని అరుణ ధర్మపురి మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తమ్మ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ అయ్యోరి రాజేష్ సర్పంచ్ మొగలి శేఖర్ సింగిల్ విండో ఛైర్మన్ సౌళ్ల నరేష్ ప్రతిమ వైద్య బృందంతో పాటు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాల్లో రైతు వేదికలు ప్రారంభోత్సవం






మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండలం ప్రజాపాలన :నర్సింహులపేట మండలంలో నర్సింహులపేట, జయపురం గ్రామాల్లో రైతు వేదికలు , స్మశానవాటికలు ప్రారంభించిన దోర్నాలల్ నియోజకవర్గ శాసనసభ్యులు డీ యస్ రెడ్యానాయక్ రెడ్యానాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే ఇంతలా రైతుల కష్టాసుకాల గురించి ఆలోచించి పని చేసిన ముఖ్యమంత్రి ఎవరులేరని ఆయన అన్నారు. కాళేశ్వర జలాలను తెచ్చి ప్రతీ చెరువును నింపిన ఘనత మన ముక్యమంత్రి ది అని అన్నారు.రైతు బంధు,రైతు భీమా,ఇంటింటికి నీరు మిషన్ భగీరథ, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి కాయక్రమాలు ఉన్నాయని అన్నారు.రైతులకు వారి పంటల గురించి అధికారులతో వేదిక అయి చేర్చించు కోవడానికి రైతు వేదికలు నిర్మించడం లాంటివి ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి ది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో , %ఎజూజూ% టేకుల శుశీల యదగిరిరెడ్డిగారు %జూఖఎం% చెర్మెన్ సంపేట రాము గౌడ్ గారు %ఓజూఎ% భూక్య సంగీత గారు %తీం% పార్టీ అధ్యక్షులు మైదామ్ దేవేందర్ గారు పలు గ్రామాల సర్పంచులు ,తదితరులు %తీం% నాయకులు

## 22వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

బాలాపూర్ : ప్రజాపాలన: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 24 లక్షల వ్యయంతో మంచి నీటి పైప్ లైన్, రోడ్లకు, కార్పొరేషన్ మేయర్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... శివనారాయణ పురం కాలనీలో 40 ఫీట్స్ రోడ్డును 20 లక్షల రూపాయలతో అదేవిధంగా జి ఎన్.ఆర్ కాలనీ లో మంచి నీటి పైప్ లైన్ 4 లక్షల రూపాయలతో నిర్మించి వివిధ అభివృద్ధి పనులకు దశలవారీగా అన్ని కాలనీలకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పరిశుభ్రత జాగ్రత్తలు పాటించాలి కరోనా మహమ్మారి వ్యాధి లక్షణాల గురించి మీకు అవగాహన అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఈ అశోక్ రెడ్డి, ఏ.ఈ బిక్కు నాయక్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, శివనారాయణపూర్ కాలనీ ప్రెసిడెంట్ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ యోగేష్, రమేష్, విద్యావతి, సీమా మంజుల, సుధీర్, నరేష్, శివ, కాలనీవాసులు, యూత్ సభ్యులు, జి ఎన్ ఆర్ కాలనీ సభ్యులు సతీష్ కుమార్, విష్ణు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, ప్రకాష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య నభ్యసించడ వల్ల వృత్తి నైపుణ్యం పెరుగుతుంది

**జిల్లా వయోజన విద్యాధికారి ఏ.పురుషోత్తంనాయక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, పిబ్రవరి09, ప్రజాపాలన :నిరక్షరాస్యులు విద్య నభ్యసించడ వల్ల వారిలో వృత్తి నైపుణ్యం పేరుగుతాయని మంచిర్యాల జిల్లా వయోజన విద్యాధికారి ఏ.పురుషోత్తం నా యక్ అన్నారు. లక్షెట్టిపేటలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల లో అమ్మ నాన్న కు చదువు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆ పాఠశాల విద్యార్థుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నిరక్షరాస్యులైన తల్లి తండ్రుల , వారి బంధువు లకు పాఠశాల విద్యార్థులు చదువు నేర్పించాలని చూసించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక కుటుంబ సమస్యలను తామే స్వయంగా పరిష్కారం చేసుకోగలు గుతారని అన్నారు. నిరక్షరాస్యులైన అమ్మా నాన్న లతోపాటు తమబంధువు లకు చదువు నేర్పేబాధ్యత కూడా విద్యార్థులపై ఉందని ఆ దిశగా తమ వంతు కృషి చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. డి ఆర్ పి రెడ్డి మల్ల ప్రకాశం విద్యార్థులు వయోజనులకు అక్షరాలు పదాలు ఎలా నేర్పించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు సునంద, అపూర్వ , ఓ.కొండపల్లి. ఆశోక్ రావు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలన


సంపాదకీయం

బుధవారం 10, ఫిబ్రవరి 2021

# అప్పులూ.. అమ్మకాలతో.. ఆత్మనిర్భరత ఎలా?

కరోనా మహమ్మారి ప్రజల ఆరోగ్యాలతోనూ దేశ ఆర్థిక వ్యవస్థతోనూ చెలగాటమాడుతున్న గడ్డు పరిస్థితుల్లో, లక్షలాది రైతులు తమ గోస పట్టించుకోమని ఉద్యమిస్తున్న సమయంలో, నిరుద్యోగం దేశ యువత శ్రమశక్తిని నిర్వీర్యం చేస్తున్న తరుణంలో ప్రవేశపెట్టబడిన 2021%--%22 కేంద్ర బడ్జెట్‌ని పరిశీలిస్తే అది అప్పులు, అమ్మకాలపైనే తప్ప పరిష్కారాలపై దృష్టి పెట్టలేదని అర్థమవుతుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తమ బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్టుగా ఈ బడ్జెట్ ఆరు స్తంభాలపై నిర్మించబడినదే అయితే అందులో కనీసం నాలుగు స్తంభాలకి సంబంధించిన కేటాయింపులు పెరగకపోగా, తగ్గాయి. 2020%--%21 బడ్జెట్ అంచనాలతో పోల్చినప్పుడు 2021- %--%22 బడ్జెట్లో తగ్గిన కేటాయింపులు పరిశీలిద్దాం. విద్యాశాఖకు కేటాయించిన బడ్జెట్‌లో 6శాతం, వ్యవసాయానికి 8శాతం, స్త్రీ శిశు సంక్షేమానికి 19%, శాస్త్రీయ పరిశోధన 3శాతం, నైపుణ్యాభివృద్ధికి 7శాతం, మైనారిటీ వ్యవహారాలకు 4శాతం కేటాయింపులు తగ్గాయి. ఒకవైపు పెట్రోలియం సహజవాయు మంత్రిత్వ శాఖకు 63% కేటాయింపులు తగ్గిస్తూ మరోవైపు ఉజ్వల పథకం కింద కొత్తగా కోటిమంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనున్నామని ప్రకటించడం కనికట్టు కంటే తక్కువేమీ కాదు. మూలధన వ్యయం ఎన్నడూ లేనంత పెంచామని మంత్రివర్యులు సెలవిచ్చినప్పటికీ వాస్తవ కేటాయింపులు పరిశీలిస్తే మొత్తం వ్యయంలో దాని వాటా కేవలం 14 నుంచి 16 శాతానికి మాత్రమే పెరిగిందని అర్థమవుతుంది. అందులో సైతం రోడ్లు, రైల్వే, రక్షణ రంగాలకు తప్ప మిగిలిన రంగాలకు మూలధన వ్యయం కేటాయింపులు నిజానికి తగ్గాయి. పెద్ద పెద్ద మొత్తాలను రకరకాల పథకాలపై ఖర్చు పెట్టనున్నామని ప్రకటించడం, ప్రతి బడ్జెట్ ప్రసంగంలోనూ ఆయా పథకాల భవిష్యత్ కాలపరిమితి 5-6 సంవత్సరాలుగా పేర్కొంటూ కేటాయింపుల విషయంలో మాత్రం అదే దామాషా పాటించకపోవడం ఆనవాయితీగా మారింది. ఈ బడ్జెట్?లో కూడా సుమారు రూ.11.5 లక్షల కోట్ల మేరకి అద్భుతమైన పథకాల ప్రకటనలను ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో చేశారు. ఇలా పెద్ద పెద్ద మొత్తాలను ప్యాకేజీ పేరుతో గత ఏడాదిగా 27 లక్షల కోట్ల వరకూ ప్రకటించారు. ఆర్బీఐ తీసుకున్న ద్రవ్యలభ్యతని పెంచే నిర్ణయాలతో పాటు అమాంబాపతు లెక్కలన్నీ అందులోనే కలిపి ప్రపంచంలోనే అతిపెద్ద ప్యాకేజీలలో ఒకటిగా పెద్ద ఎత్తున జరిగిన ప్రచారం చేశారు. అదే నిజమైతే 2020-%--%21 బడ్జెట్ అంచనాలకు, సవరించిన అంచనాలకు మధ్య ఉన్న వ్యత్యాసం కేవలం నాలుగు లక్షల కోట్లు మాత్రమే ఎలా ఉంటుంది? అందులో సైతం కేవలం ఆహార సబ్సిడీ మాత్రమే మూడు లక్షల కోట్లు ఎలా పెరిగింది? సరిగ్గా ఇక్కడే ఒక అకౌంటింగ్ మాయ జరిగింది. తమ విత్తలోటుని తక్కువగా చూపించుకోవడానికి అంతకుముందు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన సబ్సిడీ మొత్తాలను బడ్జెట్లో పూర్తిగా చూపించకుండా ఎఫ్‌సిఐ వారినే అప్పు తెచ్చుకోవలసిందిగా ఆదేశించేది. అయితే కరోనా సంక్షోభం సాకుతో ఇప్పుడు విత్తలోటు ఎక్కువ ఉన్నా పర్వాలేదు కాబట్టి తెచ్చిపెట్టుకున్న పారదర్శకతతో తాము ఎఫ్‌సిఐకి చెల్లించవలసిన బకాయి మొత్తాలను సైతం బడ్జెట్టులోకి తీసుకు వచ్చింది. శాస్త్రీయంగా అది మంచిదే. అయినప్పటికీ, పెరిగిన బడ్జెట్ వ్యయంలో మూడో వంతు కేవలం పాత అకౌంటింగ్ తప్పుని సరిదిద్దుకోవడం కోసమే అని గమనించినప్పుడు బడ్జెట్ పరిమాణం పెరుగుదల వాస్తవంగా కొంత మేరకి మాత్రమే జరిగిందని అర్థమవుతుంది. దానితోపాటు వడ్డీ వ్యయం లక్షకోట్లకు పైగా పెరగడాన్ని సైతం పరిగణనలోకి తీసుకుంటే నిజంగా పెరిగిన బడ్జెట్ మొత్తం రూ.1.8 లక్షల కోట్ల కన్నా తక్కువే. అంటే ఆహార సబ్సిడీ, వడ్డీ వ్యయాలను తీసేసి మిగిలిన బడ్జెట్ పరిమాణాన్ని గమనిస్తే గత సంవత్సరపు పెరుగుదల రేటు 14 శాతం కన్నా తక్కువగా ఈ సంవత్సరం పెరుగుదల రేటు 10 శాతం మాత్రమే ఉందన్నమాట. దేశ ఆర్థిక వ్యవస్థని పరుగులు పెట్టించాల్సిన ఈ కీలక తరుణంలో ఇలాంటి తిరోగామి బడ్జెట్ ప్రవేశపెట్టడం సబబు కాదు. జీఎస్టీ ద్వారా అలాగే కొత్త వ్యవసాయ, విద్యుత్ చట్టాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను, ఆదాయాలను పూర్తిగా హరించివేసే దిశగా అడుగులు వేస్తూ కేంద్ర ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడవడం గమనిస్తూనే ఉన్నాం. అందులో భాగంగానే పెట్రోల్ డీజిళ్ళపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తూ, అంతే మొత్తాన్ని వ్యవసాయ సెస్ పేరుతో విధిస్తూ, వినియోగదారులకి కొత్తగా ఏం భారం పడదని చాలా తెలివిగా మంత్రివర్యులు ప్రకటించారు. తద్వారా ఎక్సైజ్ సుంకంలో రాష్ట్రాల వాటా (సుమారు 41శాతం) ఎగ్గొట్టే వంచనను దాచిపెట్టారు. కేవలం ఈ ఒక్క సవరణ వల్ల అన్ని రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి ఆదాయానికి 21 వేల కోట్లకి పైగా ఎసరు పెట్టారు. ఈ వంచనా శిల్పం గత కొన్నేళ్ళుగా కొనసాగుతూనే ఉన్నా రాష్ట్ర ప్రభుత్వాలు కిమ్మనకుండా ఊరుకోవడం బాధాకరం. అన్ని రకాల ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తూ జాతీయ ఆస్తులను అమ్ముతూ- అమ్ముకోవడమే ఆత్మనిర్భరత అనే విచిత్రమైన విరోధాభాసని కేంద్ర ప్రభుత్వం ఆచరణలో పెడుతున్నది. దీనికి తార్కాణమైన ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని బల్లలు చరుస్తూ ఆహ్వానించిన మన ప్రజాప్రతి నిధుల మేధో స్థాయి ఎంత దిగజారి ఉందో మరొకసారి రుజువవుతోంది. 2021-22లో మొత్తం బడ్జెట్ వ్యయం 41శాతానికి పైగా అప్పుల ద్వారానే సమ కూరనుంది. ప్రభుత్వం చెబుతున్నట్లుగానే మన ఆర్థిక వ్యవస్థలో '%ఎ%' షేప్ రికవరీ జరగనుంటే ఇంత మొత్తంలో అప్పుల అవసరం ఎందుకు ఉంటుంది? దేశ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వానికి కట్టే జీఎస్టీ, కస్టమ్స్ సుంకాల మొత్తం కన్నా కేవలం ప్రభుత్వపు వడ్డీ ఖర్చే ఎక్కువగా ఉండటం గమనిస్తే అభివృద్ధి మాట దేవుడెరుగు... అప్పుల సుడిగుండం దేశ ఆర్థిక వ్యవస్థని అతలాకుతలం చేస్తోందని అర్థమవుతుంది. రూ.1.75 లక్షల కోట్లు డిజిన్వెస్ట్మెంట్ ద్వారా కేంద్రం సమకూర్చుకోవచ్చు గాక. అయితే ఆ మేరకు కొత్త పెట్టుబడులు తగ్గిపోతాయి కదా! అంటే ఉపాధి కల్పన జరగకపోగా ఉన్న ఉద్యోగాలు కూడా ఊడే పరిస్థితి దాపురిస్తుంది. వ్యవసాయ రంగ కేటాయింపులు తగ్గించడం, రైతుల నగదు బదిలీ (%ూవీ ఖ×ూూూాచీ%) నిధులకు సైతం కోత పెట్టడం, బడా కాంట్రాక్టర్ల జేబులు నింపే ఇన్‌ఫ్రా రంగానికి తప్ప ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి దోహదపడే ఇతర రంగాలకు కేటాయింపులు పెంచకపోవడం, పేద మధ్య తరగతి వర్గాలకు ఎలాంటి ఊరట కల్పించకపోవడం, చిన్న మధ్య తరహా పరిశ్రమలను సైతం విస్మరించడం, ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ప్రయత్నం చేయకపోవటం... ఇలా అనేక లోపాలను కప్పిపుచ్చుకుంటూ, వందేళ్లల్లో ఇదే అతి గొప్ప బడ్జెట్ అని ఎన్ని గప్పాలు కొట్టుకున్నా, దేశ ఆర్థిక వ్యవస్థ వాస్తవ పరిస్థితి ఏమిటన్నది ప్రజలందరికీ ప్రత్యక్ష అనుభవంలోకి రాకపోదు. అప్పటివరకూ ఆత్మవంచనే ఆత్మ నిర్భరత.

# వ్యవసాయంపై పన్ను




నాలుగు వర్ధమానదేశాలలో వ్యవసాయ పన్ను విధానాన్ని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) అధ్యయనం చేసింది. కెన్యాలో 2018 నుంచి సంపన్న వ్యవసాయదారులపై ఆదాయపు పన్ను విధిస్తున్నారని ఆ అధ్యయనం వెల్లడించింది. కెమరూన్‌లో ఇతర పన్ను చెల్లింపుదారుల వలే వ్యవసాయదారులు కూడా ఆదాయపు పన్ను చెల్లించవలసిందే (వాస్తవానికి రైతుల నుంచి ఈ పన్నును వసూలు చేయడం లేదు). వ్యవసాయంపై ఆదాయపు పన్నును విధించే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పిస్తూ 1997లో పాకిస్థాన్‌లో చట్టాన్ని తీసుకువచ్చారు. దీని ప్రకారం పాక్ పంజాబ్‌లో పన్నెండున్నర ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న లేదా 80 వేల పాకిస్థానీ రూపాయల ఆదాయం ఉన్న రైతులు ఆదాయపు పన్ను చెల్లించవలసి ఉంటుంది. మనదేశంలో వ్యవసాయ ఆదాయాలపై పన్ను చెల్లించనవసరం లేదు. ఈ వెసులుబాటు కారణంగా వ్యవసాయ ఆదాయానికి గాను కావేరీ సీడ్స్ రూ.186 కోట్లు, మోన్శాంటో ఇండియా రూ.94 కోట్లు పన్ను మినహాయింపు పొందాయి. ఇటువంటి పన్ను మినహాయింపు వల్ల మనకు ఆహారభద్రత సమకూరదు. ఎందుకంటే ఆ మినహాయింపు పొందిన సంస్థలు ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసేవికావు. వ్యవసాయదారులపై ఆదాయపు పన్ను విధించినా మన ఆహారభద్రతకు ఎటువంటి ముప్పు వాటిల్లదు. పైగా వ్యవసాయ ఆదాయాలపై పన్ను విధింపు ద్వారా లభించే రాబడి దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. వ్యవసాయ ఆదాయపు పన్ను ద్వారా రూ.3 లక్షల కోట్ల రాబడి (స్థూల దేశీయోత్పత్తిలో 1.2 శాతం) లభించే అవకాశముందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడయింది. సామాజిక న్యాయసాధనకూ ఈ రాబడి తోడ్పడుతుంది. సంపన్న రైతుల నుంచి వసూలు చేసిన ఆదాయపు పన్ను రాబడిని పేదలకు ఆహార సబ్సిడీలు ఇవ్వడానికి ఉపయోగించుకోవచ్చు. ఈ రూ.3 లక్షల కోట్ల రాబడితో దేశపౌరులకు మరోవిధంగా కూడా లబ్ధి చేకూర్చవచ్చు. ఆ మొత్తాన్ని దేశపౌరులందరికీ ఏడాదికి రూ.2200 చొప్పున ప్రత్యక్ష బదిలీ చేయవచ్చు. కనుక నిర్దేశిత పరిమితికి మించి భూములు, ఆదాయం ఉన్న రైతుల నుంచి ఆదాయపు పన్ను వసూలు చేయాలి. ఈ సబ్సిడీల వల్ల ఆహారధాన్యాలను సాగుచేయడం రైతులకు లాభదాయకమవుతుంది. తద్వారా మనకు ఆహారభద్రత సమకూరుతున్నది. నేడు మన ఆహారభద్రతకు ఎటువంటి ముప్పు వాటిల్లే అవకాశం లేదు. నీటిపారుదల సదుపాయాల అభివృద్ధి, అధునాతన సేద్య సాంకేతికతలు అందుబాటులోకి రావడం వల్ల 1960 దశకం నుంచి మనదేశంలో కరువుకాటకాలు సంభవించడం లేదు. ఇప్పుడు మనకు ఆహారధాన్యాల మిగులు అపారంగా ఉంది. అయితే ఆ ధాన్యరాశులను నిల్వ చేసుకోవడంలో మనం నష్టాలకు గురవుతున్నాం. అలాగే ఉత్పత్తి వ్యయం కంటే తక్కువ ధరకు వాటిని ఎగుమతి చేయడం వల్ల కూడా మనం నష్టపోతున్నాం. మరో ముఖ్యమైన వాస్తవాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవలసి ఉంది. ఏ సబ్సిడీలు మన ఆహారభద్రతకు దోహదం చేస్తున్నాయో అవే మరోవిధంగా మన ఆహారభద్రతకు హాని చేస్తున్నాయి. సబ్సిడీల మూలంగా రైతులు ఉత్పాదకాలను మితి మీరి వినియోగిస్తున్నారు. కాల్వల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని అవసరాలకు మించి వినియోగించుకుంటున్నారు. ఉపయోగించుకుంటున్న నీటికి ధర వసూలు చేయకపోవడం వల్ల రైతులు ఆ సహజవనరును దుర్వినియోగం చేస్తున్నారు. ఫలితంగా సాగునీటి కొరత ఏర్పడుతోంది. దీనివల్ల ఆహారభద్రతపై ప్రతికూల ప్రభావం పడుతోంది. అదే నీటిని పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ పార్క్‌లకు సరఫరా చేస్తే పారిశ్రామిక ప్రయోజనాలు సమకూరుతాయి. మరింత అధిక ఆదాయం లభిస్తుంది. సహజ వనరులను కాపాడుకోవడానికి గాను వ్యవసాయ సబ్సిడీలను రద్దు చేయడం శ్రేయస్కరం. వ్యవసాయ పన్నుల విధానంలో ప్రభుత్వం మూడు మార్పులను అమలుపరిచి తీరాలి. అవి: (1) వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై పన్ను విధించాలి. దీనివల్ల ఆర్థికాభివృద్ధికి ముప్పు లేకుండా సామాజిక న్యాయం, ఆహారభద్రత సమకూరతాయి. (2) నిర్దేశిత పరిమాణానికి మించి సాగు భూములు, ఆదాయం ఉన్న రైతుల నుంచి ఆదాయపు పన్ను వసూలు చేయాలి. దీనివల్ల ఆహారభద్రతకు విఘాతం లేకుండా సామాజిక న్యాయం సమకూరుతుంది. (3) వ్యవసాయ సబ్సిడీలను రద్దు చేయాలి. అదే సమయంలో సామాన్యులకు నగదు బదిలీ చేయాలి. దీనివల్ల సామాజిక న్యాయానికి ఢోకా లేకుండానే ఆహారభద్రత సమకూరుతుంది. ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

# సంక్షోభంలో బడ్జెట్ ఆర్భాటం

మౌలికరంగ అభివృద్ధికి బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు చూస్తే ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలకు ఏమాత్రమూ సరిపోవు. అందుచేతఈ రంగంలోకి ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించే ఒక విధానాన్ని ముందుకు తెచ్చారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాలలోకి ప్రైవేటు పెట్టుబడిదారులను ఆకర్షించడం ఆ విధానంలో భాగమే. ఆ ప్రైవేటు పెట్టుబడిదారులు ప్రవేశపెట్టే వినూత్న ఆర్థిక వ్యూహాలతో అదనపు వనరులను సమీకరిస్తారు. వారి వ్యాపారానికి సానుకూలంగా ఉండే వాతావరణాన్ని కల్పించడం కోసం ప్రభుత్వం వారికి మూల ధనాన్ని సమకూరుస్తుంది. ప్రభుత్వం ఈ మౌలిక వసతుల అభివృద్ధి కోసం చేసే ఖర్చు కు అవసరమైన నిధులను సమీకరించడానికి ప్రభుత్వం తన ఆస్తులను అమ్మకానికి పెడుతుంది. దానితోబాటు ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను కూడా అమ్మకానికి పెడుతుంది. కోవిడ్-19పై విజయం సంపూర్ణంగా సిద్ధిస్తుందని, కోవిడ్-అనంతర కాలంలో ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తుందని శ్రోతలను నమ్మేటట్టు చేయడం కోసం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రెండు తరహాల ప్రతిపాదనలను తన బడ్జెట్ ప్రసంగంలో ప్రత్యేకించి ప్రస్తావించారు. మొదటిది- భారత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంలో ఒక కొత్త ముందడుగు వేయనున్నట్టు నమ్మబలికారు. 2020-21లో రూ.94,452 కోట్ల మేరకు ప్రజారోగ్య రంగానికి కేటాయింపులు చేయగా ఈమారు 2021-22 లో 137 శాతం అదనంగా పెంచి రూ. 2,23,846 కోట్లు కేటాయించినట్టు ప్రకటించారు. ఇక రెండవది- రెవెన్యూ వ్యయం పెరిగి, దానివలన ద్రవ్యలోటు పెరిగితే దానినేవిధంగా సర్దుబాటు చేయాలన్న ప్రశ్నను పక్కనబెట్టి, పెట్టుబడి వ్యయాన్ని పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు. మౌలిక సదుపాయాలకోసం పెద్ద ఎత్తున ఖర్చు చేయడం ద్వారా ఆర్థిక పురోగమనం వేగం పుంజుకునేలా చేస్తామని అన్నారు. 2020-21 బడ్జెట్‌లో రూ. 4 లక్షల 12 వేల కోట్లుగా ఉన్న పెట్టుబడి వ్యయాన్ని 2021-22 బడ్జెట్‌లో రూ. 5 లక్షల 54 వేల కోట్లకు పెంచారు. వీటికి తోడు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడం కోసం బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాలలో ప్రైవేటు సంస్థల ప్రవేశానికి అవకాశాలు పెంచడంతోబాటు పలు రాయితీలను కూడా ప్రకటించారు. ఈ విధమైన చర్యల వలన విద్యుత్తు, రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వేలు తదితర రంగాలలో వృద్ధి పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన ఆర్థిక మంత్రి అట్టహాసంగా ముందుకు తెచ్చిన ఈ "ద్విముఖ అభివృద్ధి" వ్యూహం ఏ నేపథ్యంలో చూడాలి? మన ఆర్థిక వ్యవస్థ వి- ఆకారంలో (ఇంగ్లీషు అక్షరం వి ఆకారంలో) తిరిగి పుంజుకుంటుందని తెగ ప్రచారం జరుగుతున్నప్పటికీ, కోవిడ్ మహమ్మారి వలన తీవ్రతను సంతరించుకున్న సంక్షోభపు ప్రభావాన్ని మనం ఇంకా చూస్తూనే వున్నాం. లాక్‌డౌన్ కాలంలో ఆ దుష్ప్రభావాల నుండి ఆదుకోడానికి ఈ ప్రభుత్వం చేసిన నిర్వాకం ఏపాటిదో దానినీ చూశాం (వి-ఆకారంలో రికవరీ అంటే ఎంత వేగంగా ఆర్థిక వ్యవస్థ దిగజారిందో తిరిగి అంతే వేగంగా పుంజుకుంటుందని అర్థం) వివిధ రకాల ఉద్దీపన పథకాలను ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ వ్యయం పెరుగుదల మన జిడిపిలో కేవలం 1.5 శాతం మేరకే ఉంది. ప్రజలకు ఆహారం నిమిత్తం అతి తక్కువ సహాయం మాత్రమే అందించారు. ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కల్పన విషయంలో కూడా అంతే. సంక్షోభం దెబ్బకు పూర్తిగా చితికిపోయిన ప్రజానీకంలో అతి చిన్న భాగానికి మాత్రమే సగదు సహాయాన్ని అందించగలిగారు. అందుచేత కోవిడ్ తాకిడి నుండి, దాని పర్యవసానంగా మరింత ఉధృతమైన సంక్షోభం తాకిడి నుండి ప్రజలను ఆదుకోవడం విషయంలో పూర్తి చేయకుండా ఉండిపోయిన కర్తవ్యాలను ముందుగా ఈ బడ్జెట్ తలకెత్తుకుని వుండాలి. ఈ కర్తవ్యాలను అసంపూర్ణంగా విడిచిపెట్టి కోవిడ్-అనంతర పరిస్థితులపై చర్చించడం జరిగింది. ఈ కోణం నుండి చూసినప్పుడు బడ్జెట్ తీవ్ర ఆశా భంగాన్ని కలిగించింది. కోవిడ్ మహమ్మారిని అదుపు చేయడానికి ఈ బడ్జెట్‌లో వ్యాక్సినేషన్ నిమిత్తం రాష్ట్రాలకు అయ్యే ఖర్చులో ఒక చిన్న భాగాన్ని, రూ. 35,000 కోట్లను, రాష్ట్రాలకు కేటాయించారు. దానితోటే మొత్తం జనాభా యావత్తూ రోగనిరోధక శక్తిని పెంపొందించుకుంటుందని, అసలు ఇప్పటికే కోవిడ్ పై యుద్ధంలో విజయాన్ని దాదాపు సాధించేశామని భావిస్తున్నట్టు కనపడుతోంది. అందుకేనేమో, కోవిడ్ కాలంలో సంక్షేమ చర్యల కోసం చేసిన కొద్దిపాటి ఖర్చును కూడా కొనసాగించకుండా వాటికీ కోతబెట్టారు. ఉపాధి హామీ పథకాన్నే తీసుకోండి. 2020-21లో బడ్జెట్ లో రు.65,000 కోట్లు కేటాయించినప్పటికీ, ఈ పథకం కింద రూ. 1,11,500 కోట్లు ఖర్చు చేసినట్టు చూపించారు. (2019-20లో రూ. 71,687 కోట్లు వాస్తవంగా ఖర్చు చేస్తే ఆ మరుసటి ఏడాది రూ. 65,000 కోట్లు మాత్రమే కేటాయించారు) పట్టణాల్లో పెద్దఎత్తున పనులు పోగొట్టుకున్న వలస కూలీలు చాలామంది ఈ ఉపాధి హామీ పథకం వైపు మళ్ళడంతో (అడిగిన వారందరికీ పనులు కల్పించాలని ఈ ఉపాధి హామీ చట్టంలో ఉన్నది గనుక) కేటాయింపులు పెంచవలసి వచ్చింది. ఇంతమాత్రం చేతనే పరిస్థితులు మారి, సంక్షోభపు తాకిడి నుండి కోలుకున్నారని చెప్పలేం. అయినప్పటికీ 2021-22 బడ్జెట్‌లో ఈ పథకానికి కేవలం రూ. 73,000 కోట్లు మాత్రమే కేటాయించారు. ఆహార సబ్సిడీల విషయం లోనూ ఇదే తీరు కనపడింది. 2019-20 లో ఆహార సబ్సిడీల పద్దు కింద రూ. 1,08,688 కోట్లు ఖర్చు చేశారు. 2020-21 బడ్జెట్‌లో రు.1,15,570 కోట్లు కేటాయించారు. అది వాస్తవంగా రూ. 4,22,618 కోట్లకు పెరిగిందని అంచనా వేశారు. జాతీయ ఆహార భద్రతా చట్టం వర్తించే కుటుంబాలకు తలా 5 కిలోల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా పంచినందుకే ఈ పద్దు కింద జరిగిన ఖర్చు ఇంతమేరకు పెరిగింది. రాబోయే రోజుల్లో ప్రజలకు ఆహారాన్ని చౌకగా అందించే ఒక వ్యవస్థ అవసరం ఇంతటితో తీరిపోయినట్టు ఏ కోశానా భావించలేం. ఇంకా చాలామంది కోవిడ్ సంక్షోభపు తాకిడినుండి కోలుకోలేదు. అయినప్పటికీ, ప్రస్తుత సంవత్సరంలో పెట్టిన ఖర్చులో దాదాపు సగం మాత్రమే 2021-22లో కేటాయించారు. ఇందులో కూడా భారతీయ ఆహార సంస్థకు గతేడాది బకాయి పడిన మొత్తాలను చెల్లించడానికి కొంత ఖర్చు చేస్తారు. ఈ విధంగా సంక్షేమానికి ఈ ఏడాది కోతలు పెట్టడం జరిగింది. దానిని సమర్థించుకోడానికి మనం కోవిడ్ సంక్షోభాన్ని జయించేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. కోవిడ్ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకోవడంలో అన్ని రకాలుగానూ వైఫల్యం చెందింది. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోడానికే బడ్జెట్ సందర్భంగా ప్రజారోగ్యానికి కేటాయింపులు పెంచడం, పెట్టుబడుల వ్యయాన్ని పెంచడం గురించిన ఆర్భాటం చేస్తున్నారు. అసలు ఈ కేటాయింపుల వైనాన్ని ఇంకాస్త లోతుగా పరిశీలిస్తే ఆ ఆర్భాటపు బండారం కాస్తా బైట పడుతుంది. ప్రజారోగ్య రంగానికి 137 శాతం కేటాయింపులు పెంచేసినట్టు చూపించడానికి ఆ పద్దు కింద వ్యాక్సినేషన్ కోసం అనివార్యంగా చేయవలసిన ఖర్చును కూడా కలిపి చూపించారు. ఆ రూ. 35,000 కోట్లు మొత్తం వ్యాక్సినేషన్‌కు అవసరమయ్యే ఖర్చులో ఒక చిన్న భాగం మాత్రమే. ఈ మారు "ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం" అన్న పద్దు పేరు మార్చి "ఆరోగ్యం, బాగోగులు" అని పెట్టారు. దానిలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి కేటాయించినది రూ. 71,000 కోట్లు మాత్రమే. కోవిడ్ లేని గతేడాది బడ్జెట్‌లో కేటాయించినది రూ. 65,000 కోట్లు. సవరించిన అంచనాల ప్రకారం అది రూ. 78,866 కోట్లకు పెరిగింది. దానితో పోల్చినప్పుడు ఈ ఏడాది వాస్తవంగా 9.6 శాతం తగ్గింది. ఇక ఆరోగ్యం, బాగోగులు పద్దు కింద కేటాయించినదానిలో తాగునీరు, పారిశుధ్యం కింద ఖర్చు రూ. 49,214 కోట్లు ఉంది. ఇది రాష్ట్రాలకు 15 వ ఫైనాన్సు కమిషన్ ఇచ్చిన గ్రాంటు. దానిని కేంద్రం ఎటుతిరిగీ రాష్ట్రాలకు చెల్లించాల్సిందే. జల్ జీవన్ మిషన్ కింద ఇళ్ళకు వ్యక్తిగత కుళాయిలను మంజూరు చేసేందుకు అయ్యే ఖర్చు రూ. 50,000 కోట్లు కూడా ఈ పద్దు లోనే కలిపి చూపించారు. రక్షిత మంచి నీరు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నిజమే. కాని అది వైద్య, ఆరోగ్య వ్యవస్థలో ప్రధాన భాగం కానే కాదు. అయితే బడ్జెట్‌లో ఈ పద్దు కింద కేటాయింపులనే భారీగా పెంచి అదంతా వైద్య, ఆరోగ్య బడ్జెట్‌లో భాగంగా చెప్పుకుంటోంది ప్రభుత్వం. 2020-21లో గ్రామీణ మంచినీటి సరఫరాకు కేటాయించినది రూ. 10,905 కోట్లు కాగా ఈ ఏడాది దానిని 450 శాతం పెంచి రూ. 49,757 కోట్లు గా చూపించారు. ఈ సొమ్ము రోడ్లు, మౌలిక వసతుల కల్పన నిధి నుండి మళ్ళించారు.

# వినూత్న ఆధునిక పద్ధతులలో వ్యవసాయం సాగుచేయాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09 ( ప్రజాపాలన ) : వినూత్న ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రైతులకు హితవు పలికారు. మంగళవారం వికారాబాద్ నియోజక పరిధిలోని ధారూర్ మండలానికి చెందిన కెరెల్లి గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఫాస్ట్ సంస్థ సౌజన్యంతో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులు శిక్షణ కేంద్రాలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. రైతు వేదికలు రైతులకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందించటంలో ఉపయోగపడతాయని చెప్పారు. శిక్షణ కేంద్రాల సహాయంతో రైతులు పంటలపై తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని వివరించారు. అలాగే రైతులకు సంబంధించిన పలు సమస్యలను రైతు వేదికల్లో సమావేశాల ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఫాస్ట్ సంస్థ కో ఫౌండర్ సెక్రెటరీ జనరల్ విశ్రాంత ప్రొఫెసర్ శశిభూషణ్ మాట్లాడుతూ.. వాతావరణం, నేలలు, నీటి వసతులకు అనుగుణంగా మార్కెట్ ను అనుసంధానం చేసుకుంటూ పంటలు పండించాలని సూచించారు. వినూత్న ఆధునిక పద్ధతులతో వివిధ రకాల పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు వస్తాయని హితవు పలికారు. పురుగులు, తెగుళ్ళ మందులు వాడటంలో తగిన సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. నిర్ధారిత మోతాదులో సమయానుకూలంగా ఆ పంటకు సంబంధించిన మందులు వేయాలని వివరించారు. వివిధ రకాల మందులు కలిపి పిచికారీ చేయుటకు తగిన జాగ్రత్తలు అనుసరించాలని తెలిపారు." నా పంట యాప్ " గురించి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని రైతులకు కావలసిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చని అన్నారు. దేశంలో 3600 పైగా ఉన్న మార్కెట్లలోని ధరలకు అనుగుణంగా పంటలను సాగుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఏ పంటకు ఏ విధమైన ఎరువులు వేసుకోవాలో రైతులకు చక్కటి మార్గదర్శిగా ఈ యాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సబ్సిడీ, యాంత్రీకరణ, చర్చా వేదికల ద్వారా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవచ్చన్నారు." భూసార పరీక్షలు " అంశం గురించి విశ్రాంత ప్రొఫెసర్ జలపతిరావు మాట్లాడుతూ.. నేలల్లో పోషకాల సమతుల్యతలోచాలా వ్యత్యాసాలు ఉంటున్నాయని గుర్తు చేశారు. విధిగా భూసార పరీక్ష చేయించి, ఆ నివేదిక ఆధారంగా పంటలకు ఎరువులు వాడాల్సిన ఆవశ్యకత ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గి, పంట దిగుబడులు పెరగడమే కాకుండా నేలల్లో ఉండే పోషకాలను కాపాడిన వారమవుతామని చెప్పారు. రైతులు ఎక్కువగా కాంప్లెక్స్ ( మిశ్రమ ఎరువులు ) ఎరువులు వాడటంలో నేలల్లో భాస్వరం నిల్వలు పెరిగి పలు సమస్యలు సృష్టిస్తాయి. రైతులు సమిష్టిగా, సంఘాలుగా ఏర్పడితేనే ఆదాయం పెంచుకోడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు అవగాహన కల్పించడానికి విశ్రాంత శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యేకు, అధికారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయలక్ష్మి, జడ్పిటిసి సుజాత, పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, వైస్ ఎంపిపి విజయ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల, మేకలకు రోగ నివారణకు టీకాలు పంపిణీ

వలిగొండ ప్రజాపాలన : మండల కేంద్రంతోపాటు అరూర్,సుంకిశాల,టేకుల సోమారం,వేములకొండ గ్రామాలలో మంగళవారం స్థానిక పశువైద్యాధికారి రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు రోగ నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది,గొర్రెల,మేకల కాపలాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రిక అందజేత



వలిగొండ ప్రజాపాలన : మండలంలోని అరూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనర్సింహా గార్డెన్లో ఈ నెల 13 శనివారం నృసింహ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డిని ఆయన నివాసంలో కలిసి స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కల్యాణానికి తనవంతుగా 11 వేల రూపాయల విరాళం సేవా సమితి సభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో వనం శ్రీకాంత్,రమేష్,ప్రవీణ్ కుమార్,సంగీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి విరాళం సేకరణ



వలిగొండ ప్రజాపాలన మండలంలోని నెమిలకాల్వ గ్రామానికి చెందిన గోలనుకొండ నారాయణ అయోధ్యలో నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి నిది సమర్పణగా 10,516/-రూపాయలు,ఆ గ్రామ సర్పంచ్ వంగాల భిక్షపతి గౌడ్ 5,116/-రూపాయల విరాళం మంగళవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య నాయకులు కనతాల అశోక్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీరాములు వలిగొండ ఉపసర్పంచ్ మైసోళ్ల మత్స్యగిరి వార్డు సభ్యులు డొగిపర్తి సంతోష్ నాయకులు అమరెందర్,బన్సీలాల్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా నగర దీపిక ల ద్వారా ప్రజలకు అవగాహన





బాలాపూర్ : ప్రజాపాలన: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి అధ్యక్షతన సమావేశంలో దాదాపు 18కోట్ల నిధులతో కార్పొరేషన్ లోని పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలవడం జరిగింది. వివిధ కాలనీలలో పరిశుభ్రత మీద ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సభలో చర్చించారు. సభను ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ..... సీసీ రోడ్డు, డ్రైనేజి పనులు త్వరితగతిన సంపూర్తిగా చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. కరోనా పట్ల ఇంకా జాగ్రత్తగా ఉండాలని తప్పకుండా పలు డివిజన్ కార్పొరేటర్లందరూ ఆయా కాలనీల్లో పరిసరాలను పరిశుభ్రంగా పంచుకుంటూ మీరు వ్యక్తిగత జాగ్రతలు తీసుకోవాలని మేయర్ సభకు తెలియజేశారు. అదేవిధంగా హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను పరిరక్షణ ప్రతి కార్పొరేటర్ పైన ఉందని అందుకు శానిటేషన్ సిబ్బందికి సూచనలు చేయాలని వారికి తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2021 సంవత్సరంలో భాగంగా నగర దీపికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అందుకు కార్పొరేటర్లు కూడా పలు కాలని వాసులకు ప్రత్యేక చొరవ తీసుకుని అవగహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డి ఇ అశోక్ రెడ్డి, ఏ ఈ. బిక్కు నాయక్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, రామిడి కవితా రామ్ రెడ్డి, పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, సుర్ణ గంటి అర్జున్, లిక్కి మమతా కృష్ణారెడ్డి, రాళ్ల గూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, సం రెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, రామిడి మాధవి వీర కర్ణ రెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, జేని గ భారతమ్మ కొమురయ్య, బాలు నాయక్, యాతాం పవన్ కుమార్ యాదవ్, శివ కుమార్, బొద్ర మో నీ రోహిణి రమేష్ ముదిరాజ్, వంగెటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర మహేశ్వరి జైహింద్, రామోజీ అమితా శ్రీశైలం చారి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, పద్మ ఐలయ్య యాదవ్, అమిత ప్రభు, కో ఆప్షన్ సభ్యులు, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొని

కమిషనర్ కృష్ణ మోహన రెడ్డి కి సన్మానం

స్పెషల్ గ్రేడ్ ఆఫీసర్ ఉన్న కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి కి మొన్న జరిగిన పదోన్నతులలో సెలక్షన్ గ్రేడ్ ఆఫీసర్ గా పదోన్నతి అలాగే శానిటేషన్ ఇన్సిపెక్టర్ గా బాధ్యతలు చేపడుతున్న యాదగిరికి బిల్ కలెక్టర్ నుండి జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు అందుకు మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడె మోసిన మంత్రి



ఖమ్మం టౌన్ 9 ప్రజాపాలన :తనవద్ద పనిచేసే వారిని ఆప్యాయంగా చూసుకుంటారనే పేరు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఉంది. తన వ్యక్తిగత సహాయకుడు చిరుమామిళ్ల రవికిరణ్ మాతృమూర్తి దమయంతి మంగళవారం మృతిచెందారు. సంచారం తెలుసుకున్న మంత్రి పువ్వాడ దిగ్భ్రాంతి చెందారు. ఖమ్మం నగరం లోని బల్లేపల్లి ఏరియాలో ని వైకుంఠ దామం లో జరిగిన అంత్యక్రియాల్లో మంత్రి పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీ లోని తన నివాసంలో ఉంచిన భౌతికాయన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ సంస్కారంలో భాగంగా జరిగిన కార్యక్రమం లో మంత్రి పువ్వాడ పాడే మోసి తన ధాతృత్వం చాటుకున్నారు.

## గుల్లకోట ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి 50 వేలు విరాళం

### జనం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ – లింగంపెల్లి చందు

వెల్గటూర్, ఫిబ్రవరి 09 (ప్రజాపాలన): వెల్గటూర్ మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి జనంకోసం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగ ఉంచాలనే ఏకైక లక్ష్యంతో ఆర్థిక సహాయాన్ని అందించిన దాతలందరికి పేరు పేరున లింగంపెల్లి చందు ధన్యవాదాలు తెలిపారు. జనంకోసం స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు లింగంపెల్లి చందు దాతలతో కలిసి 50 వేల రూపాయలు పోగుచేసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయిన రాజిరెడ్డికి అందించారు. పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంధ సంస్థలు యువజన సంఘాలు యువకులు దాతలు ముందుకు రావాలని కోరారు.



# బీరుపూర్ శ్రీలక్ష్మీ నరసింహస్వామి జాతర

# టెండర్ల ఆదాయం 10 లక్షల 22 వేలు



బీరుపూర్, ఫిబ్రవరి 08 (ప్రజాపాలన): బీరుపూర్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర టెండర్లు సోమవారం రోజున నిర్వహించారు. లడ్డు పులిహోర 3 లక్షల 40 వేలు కొబ్బరికాయ బెల్లం 2 లక్షల 71 వేలు గండదీపం నూనె 1 లక్ష 47 వేలు కొబ్బరిముక్కలు 42 వేలు పట్టేనామలు కోరమిసాలు 2 లక్షల 22 వేలు తలనీలాలు 5 వేలు సమకూర్చినట్టు ఆలయ ఎండోమెంట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. సీతాల పానియాలు 40 వేలు మోటార్ సైకిల్ పార్కింగ్ 91 వేలు గ్రామ పంచాయతీ పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మారమేష్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ ముప్పాల రాంచందర్ రావు కోలుముల రమణ రమణారావు కేశవులు ఆంజనేయులు గ్రామస్థులు అధికారులు హాజరయ్యారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

సారంగాపూర్, ఫిబ్రవరి 09 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలం పెంబట్ల కొనాపూర్ శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. మండలంలోని 8 మందికి వివిధ శస్త్రచికిత్సలు చేసుకున్న వారికి 2 లక్షల 54 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ పథకం అన్ని వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున శ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్ ఎంపీటీసీ జోగినపల్లి సుధాకర్ రావు సర్పంచ్ ఢిల్లీ రామారావు గుర్రాల రాజేందరు రెడ్డి పల్లపు వెంకటేష్ ఓరుగంటి రమణారావు ప్యాక్స్ ఛైర్మన్స్ ఏలేటి నరసింహ రెడ్డి గుర్నాథమ్ మల్లారెడ్డి తోడేటి శేఖర్ పంగ విజయ్ సిగిరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి:ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



బీరుపూర్, ఫిబ్రవరి 09 (ప్రజాపాలన): బీరుపూర్ మండలంలోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. మండలంలోని 10 మందికి వివిధ రకాల శస్త్ర చికిత్సలు చేసుకున్న నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనారోగ్యంతో భాదపడుతూ కార్పోరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే స్తోమత లేని నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆసరాగా ఉంటుందని కరోనా విపత్కర సమయంలోను కూడ సహాయనిధి అందించటం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. సారంగాపుర్ బీర్పూర్ మండలాలకు చెందిన 20 మంది లబ్దిదారులకు 4,82,000 వేల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పాల రాంచందర్ రావు కొలుముల రమణ నారపాక రమేష్ నల్లా మహిపాల్ రెడ్డి మెరుగు రాజేశం ముక్క వెంకటేష్ సర్పంచులు రిక్కల ప్రభాకర్ పర్వతం రమేష్ అజ్మీరా ప్రభాకర్ యేసుదాసు చుంచు శారదా నరేందర్ బందెల మరియా రాజేశం ఎలగందుల లక్ష్మీఅశోక్ చిక్రం రవీందర్ గొర్ల సృజన నాయకులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలను అణచివేయాలంటే బహుజనులకు రాజ్యాధికారం రావాలి

బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ కార్పొరేషన్ విలేకర్ల సమావేశం లో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ వరంగల్ జిల్లా అర్బన్ ఎమ్మెల్యే పరకాల చల్లా ధర్మారెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లను అనుచిత వాక్యాలతో కించపరచడం మంచిది కాదని అన్నారు. శతాబ్దాలుగా వర్గ, వర్ణ విభజనలతో అతలాకుతలంగా ఉన్న భారత సమాజ ధర్మాన్ని ప్రశ్నించి, నిలదీసి, సమధర్మం, సమన్యాయం, ఏర్పాటుచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సవరణల భాగంగా పదవిలో ఉన్నానుని ఆలోచించకుండా అనుచిత వాక్యాలను అనడంలో ముమ్మాటికీ తప్పే..... అన్నారు. బహుజనులు రాజాధికార పరిపాలన లో ఉన్నప్పుడు ధర్మారెడ్డి లాంటి వాళ్ళు కాకుండా ఏవ్వరు దుర్భాష వాక్యాలను అనడం జరగదని ఇబ్రహీం శేఖర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కానీ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కూడా బహుజనులు రాజ్యాధికారం లో లేరు... కావున ఆనాడు నుండి ఈనాటి వరకు అగ్ర వర్గాల అనుచిత వాక్యాలతో బానిసగా మార్చుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లలో ఉన్నత పదవిలో కొనసాగే వారు, జ్ఞానం లేని వారిని, అదేవిధంగా ప్రజాప్రతినిధుల అధికారంలో ఉన్న స్పందించకుండా ఉండడం మనువాదం అన్నారు. చల్లా ధర్మారెడ్డి అనుచిత వాక్యాలను వ్యక్తిగతో కాకుండా అగ్ర వర్గాల ఆలోచన లో అన్నాడేమో... కానీ ఒక వ్యక్తిని కాకుండా వర్గాలను ఉటంకిస్తూ మాట్లాడిన మాటలు మీ అవివేకానికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇలాంటి వాళ్ల దుర్భాషలాడుకుండా ఉండాలంటే బహుజనులు రాజ్యాధికారం రావాలినీ అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ లో గాని, ఇలాంటి వాక్యాలను



ఎవరు అనలేరు, అదేవిధంగా లాలూ ప్రసాద్ యాదవ్ ఉన్న ప్రదేశంలో గాని, ములాయం సింగ్ యాదవ్ ప్రాంతంలో గాని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను రాష్ట్రాలలో అనుచిత వాక్యాలు వినబడవు. చల్లా ధర్మారెడ్డి అన్న వాక్యాలను సహించడం బానిసత్వం భావించవచ్చు, ప్రశ్నించే గొంతు లేనప్పుడు ఇది కూడా బానిసత్వంని చెప్పారు. ఈ వాక్యాలకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు మదన పడుతున్నారు. అగ్ర వర్గాలను వాంచాలంటే.... ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల ఓట్లు ఏకమై రాజాధికారం ఏర్పరుచుకోవాలి అప్పుడే చల్ల ధర్మారెడ్డి లాంటివాళ్లు ఇంకెవరు అనుచిత వ్యాఖ్యలను చేయడానికి భయపడతారని బడంగ్ పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ అన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**జీలుగుమాడులో 1, 8 వార్డులలో రూ 10 లక్షల నిధులతో సిసి రోడ్డుకు శంకుస్థాపన**



మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :లిశంకుస్థాపన చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు.లితెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. ఈ రోజు మున్సిపాలిటీ పరిధిలోని జీలుగుమాడు గ్రామంలో ఒకటో వార్డు ఎనిమిదో వార్డు కలిపి ఉన్న రోడ్డుకు 10 లక్షలతో సి సి రోడ్డు కు శంకుస్థాపన చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు దేవిశెట్టి రంగా, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యా లత వెంకట్ రెడ్డి, ఎంపీపీ లలిత, పట్టణ బాధ్యులు కనుమూరి వెంకటేశ్వరరావు, ఒకటో వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయమ్మ, 8వ వార్డు కౌన్సిలర్ వై వి అప్పారావు, 14వ వార్డు కౌన్సిలర్ బిక్కి అనిత, రెండో వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్, కో ఆప్షన్ సభ్యులు కొటారి రాఘవరావు, టిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం



మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :బీజేపీ పట్టణ కమిటీ,మరియు రురల్ మండల కమిటీ ఆద్యర్యములో, ఎన్నికల సమీక్ష సమావేశం జరిగింది, ఈ సమావేశములో, బూత్ కన్వీనర్లు సమావేశం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు,మరియు మధిర అసెంబ్లీ %ఎశ్రీఎ% కన్వీనర్, వేణుగోపాలరెడ్డి గారు పాల్గొని %ఎశ్రీఎ% బూత్ ఇంచార్జ్ లకు దిశ నిర్దేశం చేయటం జరిగింది, ఈ కార్యక్రమములో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిలువేరు సాంబశివరావు, బీజేపీ సీనియర్ నాయకులు పెరుమాళ్లపల్లి విజయరాజు, రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు, %దీ% రామకృష్ణ, %ూ% నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు, %చీ% జయపాల్, %వీ% సాయిరామ్, %ఖ% నరసింహారావు,%ూ% సుమంత్, గురవయ్య,

## 11న జరిగే సదస్సును విజయవంతం చేయండి : ఎంఆర్‌పిఎస్




మందమర్రి ఫిబ్రవరి 9 ప్రజపాలన: ఉమ్మడి అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల లో నిర్వహించే సమీక్షాసమావేశం సందర్బంగా జరగనున్న సదస్సులో పాల్గొనడానికి మందకృష్ణ మాది వస్తున్నందున 11న జరిగే సదస్సను విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జిల్లా కో ఆర్డినేటర్ పెద్దవల్లి సత్యనారాయణ మందమర్రి మండల ఇన్‌చార్జి వాసాలన సాగర్ లు మంగళవారం స్తానిక ప్రస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాల నుండి ఎబిసిడి వర్గీకరణ దిశగా ఎన్నో పోరాటాలు ఉద్యమాలు లనేక అవమానాలు పొంది అలుపులేని పోరాటం చేస్తున్న దళితుల పెన్నిది ఎస్ టి , ఎస్ సి , బిసి, మైనారిటిల ఆశాజ్యోతి మందకృష్ణమాదిగ అని అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 2000 సంవత్సరం నుండి2004 వరకు ఎస్ సి ఎబిసిడి వర్గీకరణ జరిగితే మాదిగ మాదిగ ఉప కులాలు 23000ఉద్యోగాలు అందిపుచ్చు కోవడం జరిగిందన్నారు. కొంత మంది స్వార్ధ సోదరులు ఆర్ధికంగా రాజకీయంగా సామాజికంగా పలుకుబడితో దానిని నిలిపివేయడం జరిగిందని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కాని రాజకీయంగా, సామాజికంగా, మాదిగలు మాదిగ ఉపకులాలు, ముందుకు పోలేని పరిస్థితి ఈ విషయం పై ఈ నెల చివరి వారంలో సుప్రింకోర్టులో ఎస్ సి ఎబిసిడి వర్గీకరణపై వాదనలు ఉన్నందున ప్రతీ మాదిగ మాదిగ ఉపకులాలు ఇంటి ఇంటికి తిరుగుతూ వర్గీకరణ కోసం తెలియజేస్తూ వారిని ఆర్ధిక సహాయం తీసుకొవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై సమీక్షా సమావశం జరగనున్న దృష్ట్యా మందకృష్ణ రానున్నారు. ఈ సమీక్షా సమావేశాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జిడి సారంగం, గిన్నారపు రవి, సంగి రవి, సీనియర్ నయకులు, పెరుక నర్సయ్య, ఆవునూరి పోషం, రాంశ్రీను, రాజలింగం, రత్నం మొగిలి, సిరికొండ సదానందం, వెంకటేష్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## సేవకై జీవించు - సేవకై తపించు



మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :ఆర్యవైశ్య పేద విద్యార్థి యోగేష్ కు న్యాయశాస్త్రం చదువుటకు ఫీజు చెల్లించిన శ్రీ పబ్బతి వెంకట మోహన్ రావు గారు లిగత 15 రోజుల క్రితం, మన ఆర్యవైశ్య సోదరుడు చిరంజీవి మిట్టపల్లి యోగేష్, ఖమ్మం - విద్యార్థి మంచి ర్యాంకు తో న్యాయశాస్త్రం నందు ఐదు సంవత్సరాలు అభ్యసించడానికి ఆర్థిక స్తోమత లేనందువలన మన సేవా సమితి ద్వారా ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరుడు పసురా కెమికల్స్ అధినేత శ్రీ పబ్బతి వెంకట మోహన్ రావు గారు స్పందించి, మాట ఇచ్చి ఈరోజు మొదటి సంవత్సరం ఫీజు 29,000 రూపాయలు చెల్లించినారు. ఈ విద్యార్థి హైదరాబాద్ అరోరా లీగల్ సైన్స్ కాలేజీ బండ్లగూడ నందు చేరినాడు. లిఈ విద్యార్థికి చదువుతోపాటు, పార్ట్ టైం లో పనిచేయుటకు హైదరాబాద్ నందు ఉపాధి కల్పిస్తామని దాత శ్రీ పబ్బతి వెంకట మోహన్ రావు గారు ఈ సందర్భంగా తెలిపారులి. లిఈ సందర్భంగా యోగేష్ వారి, తల్లిదండ్రులు, మధిర సేవా సమితి ద్వారా ఆర్థికంగా అందించి చేయూత నిచ్చిన పెద్దలు, ప్రముఖులు, దైవ సమానులు శ్రీ పబ్బతి వెంకట మోహన్ రావు గారి కుటుంబమునకు ధన్యవాదాలు తెలుపుతూ మా ఇంట సరస్వతీ దేవిని తరతరాలుగా అభివృద్ధి చెందుటకు, పాటుబడుతున్న మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాంలి.

## పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఆధార్ లింకప్ సెంటర్



మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :సైదెల్లిపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్‌ప్ సెంటర్, పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైదెల్లిపురం మరియు మర్లపాడు గ్రామ ప్రజలకు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిబండ్ల. చిట్టిబాబు గారు, గ్రామ సెక్రటరీ వెంకటకృష్ణా రెడ్డి గారు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో బడ్డీ కొట్లు కాలిపోయిన చిరు వ్యాపారస్తులకు ఆర్థిక సహాయం



మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :కాంప్లెక్స్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో, బడ్డీ కొట్లు కాలిపోయిన చిరు వ్యాపారస్తులకు, మధిర మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ లిమల్లాది వాసులి గారి సతీమణి కౌన్సిలర్ లిమల్లాది సవితలి గారు. ఈరోజు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్, ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, పట్టణ మైనార్టీ సెల్ నాయకులు షేక్ జహంగీర్, ఐఎన్టియుసి నాయకులు షేక్ బాజీ, ఇస్మాయిల్,రబ్బాని, మొదలగు వారు పాల్గొన్నారు

## 5వ రోజు కొనసాగిన కాంట్రాక్టు కార్మికుల దీక్ష



క్యాతన్ పల్లి , ఫిబ్రవరి 09, ప్రజాపాలన :మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్పి లో కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహించిన 21 మంది చేస్తున్న నిరాహార దీక్ష మంగళవారం 5వ రోజు చేరుకుంది. మంగళవారం కాంట్రాక్టు కార్మికులు మాట్లాడుతూ సి హెచ్ పి లో నూతనంగా కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టరు తమను విధులకు తీసుకోకపోవడం ఆందోళనకు గురిచేస్తుందని అన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యదోరణితో కాంట్రాక్టు కార్మికులు గత 5 రోజులుగా నిరాహారదీక్ష చేయడం కుటుంబాలను ఆవేదనకు గురిచేస్తుందని వాపోయారు. నిరాహార దీక్ష ప్రారంభం నుండి టిబిజికెఎస్, సిఐటియు, టిఎన్టియుసి, ఐఎన్టియూసి, టియుసిఐ వివిధ కార్మిక సంఘాలు మద్దతు పలకుతున్న యూనియన్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. విధుల్లోకి తీసుకునేంతవరకు నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలియజేశారు. అధికారులు చొరవ తీసుకొని కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. కాంట్రాక్టర్ ఇతర ప్రాంతాల నుండి వ్యక్తులను తీసుకువచ్చి పనులు చేయించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్ అడ్డదారిలో పనులు జరిపించినట్లైతే పనులను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు

## ఔదార్యాన్ని చాటుకున్న పుల్లం ఖండం చంద్రశేఖర్..

షార్ట్‌సర్క్యూట్తో షాపు దగ్గ మైన చిరువ్యాపారికి రూ 5 వేల ఆర్థిక సహాయం



మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన :ఆదివారం ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా షార్ట్ సర్క్యూట్తో నాలుగు షాపులు దగ్ధం అయిన సంగతి విదేత మే దీనిలోని షన్ను అనే చిరు వ్యాపారి షాపు పూర్తిగా దగ్ధం కావడంతో ఈరోజు ప్రముఖ వ్యాపారి సామాజిక సేవ కర్త పుల్లం ఖండం చంద్రశేఖర్ గారు సన్ను కి రూ 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి ఔ ధైర్యాన్ని చాటుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణ గుప్త ఉన్నారు.

## వినియోగ దారులపై భారం పడకుండా చూడాలి

మధిర,ఫిబ్రవరి 09, ప్రజాపాలన : హెచ్.పీ గ్యాస్ డీలర్ శ్రీ వెంకటేశ్వర హెచ్ పీ గ్యాస్ వినియోగదారులపై గ్యాస్ బండ రేటు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఈ డీలర్లు అసలు రేటు కంటే మళ్లీ డెలివరీ చార్జీలు అని 15 నుంచి 30 రూపాయలు వసూలు చేస్తున్నారు ఈ వసూళ్ల బాదుడు తట్టుకోలేకవిలేకరులకు వెల్లడించారు ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు తనిఖీ చేసి వినియోగదారులపై భారం పడకుండా ఉండాలని ప్రజలు కోరుతున్నారు



# నోరు మంచిదైతే ఆరోగ్యమూ మంచిదే!

సంపూర్ణ ఆరోగ్యం నోటి శుభ్రత నుంచే మొదలవుతుంది. నోట్లో తలెత్తే స్వల్ప మార్పుల మీద ఓ కన్నేసి ఉంచుతూ, అప్రమత్తంగా వ్యవహిరిస్తూ ఉండాలి. 'లేదంటే గోటితో పోయే సమస్యకు గొడ్డలితో పని పడే సందర్భాలు ఎదురుకావచ్చు' అంటున్నారు దంతవైద్యులు!

నోటిలో దాదాపు 300 నుంచి 700 రకాల బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ నివసిస్తూ ఉంటాయి. ఇవన్నీ ఒక ఎకో సిస్టంలో ఉంటాయి. ఈ సిస్టం సమతులంగా ఉన్నంతకాలం నోటి ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందీ ఉండదు. ఇందుకోసం పరిశుభ్రంగా దంతధావనం చేసుకోవడం, నోట్లో ఆహార పదార్థాలు ఇరుక్కోకుండా చూసుకోవడం లాంటివి చేయాలి. అయితే ఈ జాగ్రత్తల్లో పొరపాటు జరిగితే, ఎకో సిస్టంలో అసమతౌల్యం ఏర్పడి ఇన్‌ఫెక్షన్లు మొదలవుతాయి. నోట్లో పుండ్లు ఏర్పడడం మొదలవుతుంది. కాబట్టి నోటి శుభ్రత పాటించడం అత్యవసరం. అంతేకాకుండా సక్రమమైన పద్ధతిలోనే దంతధావనం చేయడం, సరైన బ్రష్ ఎంచుకోవడం, ఎగుడుదిగుడు పళ్లు లేకుండా జాగ్రత్తపడడం, దురలవాట్లకు దూరం ఉండడం చేయాలి. అలాగే క్రమం తప్పకుండా ప్రతిరోజూ దంతాలు, చిగుళ్లను పరీక్షించుకోవాలి. ప్రతి ఆరు నెలలకోసారి దంతవైద్యులను కలుస్తూ ఉండాలి.

**పిల్లల్లో దంత సమస్యలు!**

చనుబాలు లేదా పాల బాటిల్‌తో పాలు తాగే పసికందులు రాత్రంతా నోట్లో చనుమొన లేదా కృత్రిమ నిపుల్ ఉండిపోవడం వల్ల లాక్టోబాసిల్లస్ బ్యాక్టీరియా పెరిగిపోతుంది. ఈ అలవాటు మూలంగా పాల పళ్లు పెరిగే క్రమంలోనే పసుపుపచ్చగా మారి, తేలికగా విరిగిపోవడం మొదలవుతుంది. ఇలా పాల దంతాలు ఇన్‌ఫెక్షన్‌కు గురికాకుండా నియంత్రించకపోతే వాటి స్థానంలో శాశ్వత దంతాలు ఎగుడుదిగుడుగా పెరిగే ప్రమాదం ఉంటుంది. మూడు నుంచి నాలుగేళ్ల వయసులో ఆహారపుటలవాట్లు, సరిగా దంతాలు శుభ్రపరుచుకోకపోవడం కారణంగా పిప్పి పళ్ల సమస్య మొదలవుతుంది. ఈ వయసులో కొన్ని పాల పళ్లు, కొన్ని శాశ్వత దంతాలు ఉండడం మూలంగా దంతాల మధ్య ఖాళీలు, పెరిగే



కొత్త దంతాల ఆకారాల్లో అవకతవకలు ఏర్పడతాయి.

జాగ్రత్తలు: పదేళ్ల లోపు వయసు పిల్లలకు తల్లిదండ్రులే దంతధావనంలో సహకరించాలి. ప్రారంభంలో వేలికి తొడుక్కునే టూత్ బ్రష్ ఉపయోగించి, పిల్లల చిగుళ్లు, పాల దంతాలు ప్రతి రోజూ సున్నితంగా శుభ్రం చేస్తూ ఉండాలి. తమంతట తాము బ్రష్ చేసుకోగలిగే పిల్లలకు సరైన బ్రషింగ్ విధానం నేర్పించాలి.

**కేన్సర్‌గా మారవచ్చు!**

నోట్లో తలెత్తే సాధారణ సమస్య ఎరుపు, తెలుపు పుండ్లు. వీటిలో ఎరుపు రంగు పుండ్లు ఇన్‌ఫ్లమేటరీ, ఇన్‌ఫెక్షన్ కారకాలు. నొప్పితో కూడిన వీటిని యాంటీ బయాటిక్స్‌తో తగ్గించుకోవచ్చు. అయితే ఎరుపు రంగు కలిగి ఉండి, నొప్పి లేకుండా ఉంటే కేన్సర్ పుండ్లుగా మారే అవకాశాలు ఎక్కువ. ఇలాంటి ప్రీ మాలిగ్నెంట్ లీజన్స్‌ను బయాప్సీ ద్వారా నిర్ధారించి, వీలైనంత త్వరగా చికిత్స మొదలుపెట్టడం అవసరం. కాబట్టి నోట్లో తలెత్తే ఏ రకమైనా పుండునూ నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని రకాల తెల్లని పుండ్లు ధూమపానం, పొగాకు నమలడం, గుట్కాల వల్ల తలెత్తుతాయి. నాలుక, చిగుళ్ల మీద, బుగ్గల లోపల ఈ రకమైన పుండ్లు ఏర్పడతాయి. అయితే ఎలాంటి పుండ్లు ఏర్పడినా ఆలస్యం చేయకుండా దంతవైద్యులను కలిసి పరీక్ష చేయించుకోవడం అవసరం.

**మహిళల్లో దంత సమస్యలు!**

కౌమార దశలో, గర్భిణిగా ఉన్న సమయంలో మహిళల్లో ప్రధానంగా చిగుళ్లకు సంబంధించిన జింజివైటిస్ సమస్య తలెత్తుతూ ఉంటుంది. ఈ సమస్యకు కారణం ఆయా సమయాల్లో వారి శరీరంలో చోటుచేసుకునే హార్మోన్లలో హెచ్చుతగ్గులే! అయితే కారణం హార్మోన్ల హెచ్చుతగ్గులే అయినా, దీనికి నోటి శుభ్రత లోపం తోడైతే ఈ సమస్య మరింత తీవ్రమై పెరిడాంటైటిస్‌కు దారితీస్తుంది. కాబట్టి వైద్యులను కలిసి స్కేలింగ్ చికిత్స తీసుకుని, నోటి శుభ్రత కూడా కొనసాగించాలి.

**చిగుళ్ల నుంచి దవడకు..**

దీర్ఘకాలం పాటు నోటి శుభ్రతను నిర్లక్ష్యం చేస్తే జింజివైటిస్ ఇన్‌ఫెక్షన్ తలెత్తుతుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే అది దవడ ఎముకకు పాకి పెరిడాంటైటిస్‌గా పరిణమించే ప్రమాదం ఉంటుంది. 25 నుంచి అంతకంటే ఎక్కువ వయసులో ఈ సమస్య సర్వసాధారణం. అంతకంటే తక్కువ వయసులో కూడా ఈ సమస్య అరుదుగా కొందరిలో కనిపించవచ్చు. సరైన కాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే బోన్ లాస్ (ఎముక కరిగిపోతుంది) మొదలవుతుంది. కాబట్టి నోటి శుభ్రత పాటించడంతో పాటు, దంతాలు ఊడిపోయినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆ ఖాళీని కట్టుడు పళ్లతో భర్తీ చేసుకోవాలి. దంతాలు ఊడిపోయినప్పుడు ఆ ఖాళీని అలాగే వదిలేస్తే, పక్కన ఉన్న దంతాలు వదులై, ఇన్‌ఫెక్షన్లు మొదలవుతాయి. ఇదే పరిస్థితి పునరావృతమై దంతాలు ఒక్కొక్కటిగా ఊడిపోతాయి.

**13 – 20 ఏళ్ల వారిలో....**

ఈ వయసులోనే జ్ఞానదంతాలు రావడం కూడా కనిపిస్తుంది. విపరీతమైన దవడ నొప్పి, తలనొప్పి, చెవి నొప్పి మొదలవుతాయి. పిల్లలు ఇలాంటి నొప్పుల గురించి చెప్పినప్పుడు దంత సమస్యగానే భావించి దంతవైద్యుల దగ్గరకు తీసుకువెళ్లాలి. ఈ వయస్కుల్లో పిప్పి పళ్లూ సహజమే! కొందరికి ఫిల్లింగ్స్‌తో సమస్యను సరిదిద్దవచ్చు. ఇన్‌ఫెక్షన్ నరం వరకూ చేరుకుంటే రూట్ కెనాల్ చికిత్స అవసరం పడుతుంది. ఆహారపుటలవాట్లు, రాత్రివేళ నిద్రలో దంతాలు కొరకడం లాంటి అలవాట్లే ఇలాంటి ఇన్‌ఫెక్షన్లకు, సమస్యలకు కారణం.

జాగ్రత్తలు: ఈ వయస్కుల్లో బయల్పడే పిప్పి పళ్లను నిర్లక్ష్యం చేయకూడదు. అలాగే ఎగుడుదిగుడు దంతాలను కనిపెట్టి దంతవైద్యుల సహకారంతో వాటిని సరిచేసే చికిత్సలను ఆశ్రయించాలి. నిద్రలో దంతాలు కొరికే అలవాటు మానసిక ఒత్తిడితో మొదలవుతుంది. చదువు, కెరీర్‌కు సంబంధించిన ఒత్తిడిలు ఉంటే, వాటిని తగ్గించుకోగలిగే సూచలను అందించాలి. పళ్ల కొరుకుడుతో దంతాలు దెబ్బతినకుండా నైట్ గార్డ్స్ వంటి పరికరాలు ఉపయోగించవలసి ఉంటుంది.

**దంతాలకు గుండెకు లంకె!**



పెరిడాంటైటిస్ బ్యాక్టీరియా గుండె కవాటాల్లో ఉండే బ్యాక్టీరియా ఒకేలా ఉంటాయి. కాబట్టి పెరిడాంటైటిస్ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, బ్యాక్టీరియా గుండెకు చేరి గుండె సమస్యలకు కారణమయ్యే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాల్లో రుజువైంది. కాబట్టి దంతాలకు సంబంధించిన ఏ చిన్న సమస్యనూ నిర్లక్ష్యం చేయకూడదు.

# మహారాస్నాదికాడ

ఆయుర్వేద వైద్యశాస్త్రంలో వాతరోగ చికిత్సకు ప్రాచుర్యంలో ఉన్న ఔషధాలలో మహారాస్నాదికాడ ఒకటి. దీని తయారీ, ఉపయోగాల గురించి ఆయుర్వేద శాస్త్రగ్రంథమైన శార్ఙ్గధరసంహితలోని మధ్యమకాండలో వివరించడం జరిగింది. ఈ ఔషధం బ్రహ్మచే ఉపదేశించబడినదిగా శాస్త్రగ్రంథాల్లో చెప్పబడింది. మహారాస్నాదికాడ ఔషధంలో ముఖ్యమూలిక దుంపరాష్ట్రము. దీనిని సంస్కృతంలో మహబలిరాస్న అని పలు పేర్లు కలవు. ఇది పసుపు ముక్కలాగా ఉంటుంది. దీని దుంప సువాసన కలిగి ఉంటుంది. ఔషధాలలో దుంపనే ఎక్కువగా వాడతారు. మహారాస్నాదికాడను దుంపరాష్ట్రంతో పాటు దురదగొండి, ఆముదపు వేళ్లు, దేవదారు బెరడు, వస, అడ్డసరంపు ఆకు, తుంగ, తెల్లగలిజేరు, తిప్పతీగ, పల్లేరు, రేలకాయ గుజ్జు, పిప్పళ్లు, చిన్నములక మొదలైన 30 రకాల మూలికలతో కలిపి



కషాయంగా కాచి తయారుచేస్తారు. మహారాస్నాదికాడ పలురకాల వాత రోగాల చికిత్సలో ఉపయోగిస్తారు. సర్వాంగ కంప వాతం, గూని వాతం, పక్షఘాత వాతం నడుము మొదలు కాళ్ల వరకూ వాతం కలుగజేసే గృధ్రసీవాతం మొదలైన పది రకాల వాతములకు విశేషంగా పనిచేస్తుంది. ప్రస్తుత కాలంలో ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్లనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి మహారాస్నాదికాడ గొప్ప ఔషధంగా పనిచేస్తుంది. గర్భధారణ సమస్యను సరిచేయడానికి అనుపానంగా దీన్ని వాడడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

ఉపయోగించే మోతాదు: పెద్దలు 10 మి.లీటర్లు, పిల్లలు 5 మి.లీటర్లు చొప్పున ఉదయం, సాయంత్రం వైద్యుల సూచన మేరకు తీసుకోవలెను. ప్రస్తుతం ధూద్ పాపేశ్వర్, జైద్యనాథ్, వైద్యరత్న వంటి ఆయుర్వేద మందుల సంస్థలు మహారాసాద్నికాడను తయారుచేస్తున్నాయి.

## ఆ సమస్య కూడా...



ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీలు, గుండె... ఈ అంతర్గత అవయవాల మీద దాడి చేయడంతో పాటు కరోనా వైరస్ పురుషుల పునరుత్పత్తి వ్యవస్థనూ కుదేలు చేస్తుందని అధ్యయనాల్లో తేలింది. ఇన్‌ఫ్లమేషన్, ఆక్సిడేషన్ స్ట్రెస్‌లను కలిగించడంతో పాటు పురుషుల్లో వీర్యకణాల మరణానికి కూడా కరోనా కారణమవుతోంది. ఈ వైరస్ పురుషుల పునరుత్పత్తి వ్యవస్థ మీద దాడి చేసి, వీర్యకణాల ఉత్పత్తిని దెబ్బతీసి, పునరుత్పత్తికి తోడ్పడే హార్మోన్లను అస్తవ్యస్తం చేస్తుందని అధ్యయనాల్లో వెల్లడైంది. కణజాలాన్ని నాశనం చేయడానికి వైరస్ ఉపయోగించే రిసెప్టార్లు ఊపిరితిత్తులతో పాటు పురుషుల వృషణాల్లో సైతం కనిపించడంతో పరిశోధకులు ఈ నిర్ధారణకు వచ్చారు. అయితే కరోనా కారక వ్యంధత్వ తీవ్రత, సోకిన కరోనా ఇన్‌ఫెక్షన్ తీవ్రత మీద ఆధారపడి ఉంటుందనీ, కరోనా నుంచి కోలుకున్న తర్వాత ఈ సమస్య ఎంత కాలానికి అదుపులోకి వస్తుందనే ఇప్పుడే చెప్పలేమనీ వారంటున్నారు. కాబట్టి కరోనా రక్షణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని వైద్యులు, పరిశోధకులు సూచిస్తున్నారు.

## జుట్టు నల్లగా...!

చిన్న వయసులోనే కొందరికి జుట్టు తెల్లబడుతుంటుంది. అయితే ఈ సమస్య దూరం కావాలంటే ఇదిగో ఇలా చేయండి.

వెల్లుల్లి పొట్టును తీసుకుని ఒక పాత్రలో వేసి అవి బాగా నల్లగా అయ్యేవరకూ మధ్య మధ్యలో గరిటితో కలుపుతో ఫ్లేమ్ మీద వేగించాలి.

అవి నల్లగా వేగిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి చల్లారనివ్వాలి.

చల్లారిన తర్వాత దానిని మిక్సీలో వేసి మెత్తగా పొడిలా చేసి సీసాలో పెట్టుకోవాలి.

జుట్టుకు రాసుకోవాలనుకున్నప్పుడు ఆ పొడిని మీ జుట్టు పొడవు, ఒత్తును బట్టి తగిన పరిమాణంలో తీసుకుని ఒక గిన్నెలో పోసి అందులో తగినంత కొబ్బరినూనె వేసి పేస్టులా చేసుకోవాలి.టైముంటే రెండు గంటలపాటు ఆ మిశ్రమాన్ని నాననిస్తే మంచిది. సమయం లేకపోతే వెంటనే కూడా ఈ పేస్టను తలకు రాసుకోవచ్చు. రాత్రి పేస్ట తయారుచేసుకుని పొద్దున తలకు బ్రష్‌తో రాసుకుని ఒక గంటపాటు అలాగే ఉంచుకోవాలి.ఆ తర్వాత షాంపుతో స్నానం చేయాలి. తెల్లవెంట్రుకలు ఉన్నవాళ్లు పదిహేను లేదా ఇరవై రోజులకు ఒకసారి ఈ వెల్లుల్లి పొట్టు పేస్టును ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది.






# దృశ్యం-2 రీమేక్.. వెంకీ ఏమంటున్నాడంటే..?



'దృశ్యం..' 2014లో వచ్చిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. సింగిల్ లైన్ పై సాగిన ఈ మర్డర్ ఛేజింగ్ మూవీ.. కట్టుదిట్టమైన స్క్రీన్ ప్లేతో ప్రేక్షకులను సీటుకు కట్టిపడేసింది. విక్టరీ వెంకటేష్ - మీనా ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ మూవీ.. అన్ని వర్గాలనూ విశేషంగా ఆకట్టుకుంది. అయితే.. ఈ చిత్రం మలయాళం రీమేక్ అన్న సంగతి తెలిసిందే. మోహన్ లాల్ పోషించిన పాత్రలో మన వెంకీ కనిపించి అద్భుతః అనిపించాడు. కాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్ వచ్చేస్తోంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా ఫినిష్ చేసుకొని ఫిబ్రవరి 19 న విడుదలకు సిద్ధంగా ఉంది. మలయాళంలో దృశ్యం-2 సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో.. తెలుగులో ఈ చిత్రం రీమేక్ అంశం కూడా తెరపైకి వచ్చింది. మొదటి పార్ట్ లో వెంకీ నటించడం.. అది సూపర్ హిట్ కావడంతో.. దృశ్యం-2 రీమేక్లోనూ వెంకటేష్ నటిస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే.. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం ఈ రీమేక్ చేయడానికి వెంకీ సిద్ధంగా లేరట! దీనికి కారణం మలయాళం దృశ్యం-2 డిజిటల్ ప్లాట్ ఫాంలో విడుదల కావడమే! అవును.. ఫిబ్రవరి 19న రాబోతున్న ఈ సీక్వెల్ మూవీ అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ కాబోతోంది. మొదటి పార్టు క్రియేట్ చేసిన ఇంట్రస్ట్ దృష్ట్యా.. వరల్డ్ వైడ్ గా చాలా మంది ఈ సినిమాను ఓటీటీలో చూసే అవకాశం ఉందని వెంకీ భావిస్తున్నాడట. చాలా మంది మలయాళం ఈ సినిమాను ఓటీటీలో చూసేసిన తర్వాత.. రివ్యూలు చదివేసిన తర్వాత.. మళ్లీ తెలుగులో రీమేక్ చేస్తే అంత క్యూరియాసిటీ ఉండదని భావిస్తున్నాడట వెంకీ. ఇదే విషయాన్ని సోదరుడు సురేష్ బాబుతో చర్చించారని దీంతో.. ఈ ప్రాజెక్ట్ కు దూరంగా ఉండడమే మేలని నిర్ణయించుకున్నారని సమాచారం. కాగా.. ప్రస్తుతం వెంకటేష్ ఎఫ్- 3లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దర్శకుడు తరుణ్ భాస్కర్ వెంకీతో ఓ మూవీ ప్లాన్ చేశాడట. ప్రస్తుతం డిస్కస్ స్టేజ్ లో ఉందట. అంతా ఓకే అనుకుంటే.. ఎఫ్-3 పూర్తి కాగానే.. ఈ చిత్రాన్నిపట్టాలెక్కిస్తాడట విక్టరీ మ్యాన్.

## నాకు ఆ వ్యాధి ఉంది.. సిగ్గు పడాల్సిందేముంది? - కాజల్




టాలీవుడ్ టాప్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఫిట్ నెస్ గురించి కొత్తగా చెప్పేదేముంటుంది? మంచి డైట్ మెయింటెయిన్ చేసే చందమామ.. తన శరీర సౌష్టవాన్ని పదేళ్లుగా పద్ధతి కాపాడుకుంటూ వస్తోంది. చెక్కిన శిల్పంలా ఉండే ఈ బ్యూటీకి ఉన్న ఫ్యాన్స్ గురించి సోషల్ మీడియాలో ఉన్న ఫాలోవర్ల గురించి తెలిసిందే. పాలరాతి బొమ్మలా ఉండే ఈ అమ్మడు కూడా ఓ అనారోగ్య సమస్యతో బాధపడుతోందట! ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించింది కాజల్. "నాకు ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు బ్రాంకియల్ ఆస్తమా అటాక్ అయ్యిందన్న విషయం తెలిసింది" అని చెప్పిందీ హీరోయిన్. పాలు చాక్లెట్లు మొదలు ఇష్టంగా అన్నీ తినాల్సిన వయసులో.. ఆహారం విషయంలో ఆంక్షలు విధించడం తనకింకా గుర్తుందని చెప్పారు. ఇక శీతాకాలం వస్తే తన పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉండేదని గుర్తుచేసుకున్నారు. "శీతాకాలం వచ్చిందంటే బ్రాంకియల్ ఆస్తమా లక్షణాలు మరింత పెరిగేవి. దుమ్ము ధూళిలోకి వెళ్తే తీవ్ర ఇబ్బందులు పడేదాన్ని. ఆ పరిస్థితుల నుంచి బయట పడటానికి ఇన్ హేలర్ ఉపయోగించడం తప్పనిసరైంది. అది వాడడం వల్ల వెంటనే మార్పు కనిపించేది. అందుకే.. ఎప్పుడూ నా వెంట ఓ ఇన్ హేలర్ తప్పకుండా ఉండేలా చూసుకుంటా" అని చెప్పింది కాజల్. అంతేకాకుండా.. ఈ విషయంలో ఇతరులు ఎలా భావిస్తారోననే విషయాన్ని కూడా చెప్పిందీ చందమామ. "మన దేశంలో చాలామందికి ఇన్ హేలర్ అవసరం. అయితే.. అందరూ ఏమనుకుంటారోనని దాన్నో చేయకూడని పనిగా భావించి ఎవరూ తమ వెంట ఉంచుకోరు. పబ్లిక్గా అయినా... ప్రైవేట్గా అయినా... ఇన్ హేలర్ ఉపయోగించడానికి సిగ్గుపడాల్సిన అవసరం లేదు. ఈ విషయం అందరికీ అర్థమయ్యేలా తెలియజెప్పేల ప్రయత్నిద్దాం. సే ఎస్ టు ఇన్ హేలర్స్" అని సోషల్ మీడియాలో పోస్టు చేసింది కాజల్.

## రేసుగుర్రమంటి చియాన్ కోసం ఉప్పెన బ్యూటీ




అక్కినేని చియాన్ అఖిల్ ప్రస్తుతం మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. పూజా హెగ్డే ఇందులో కథానాయిక. బొమ్మరిల్లు భాస్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ తేదీని వెల్లడించనున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈలోగానే అఖిల్ తో సురేందర్ రెడ్డి సినిమాకి ప్రీప్రొడక్షన్ మొదలైంది. ప్రస్తుతం తన పాత్ర కోసం అఖిల్ ప్రిపరేషన్ లో ఉన్నారు. సూరితో అఖిల్ కాన్సెప్ట్ కూడా పూర్తి వైవిధ్యంగా ఉంటుందని తెలిసింది. గుర్రాల రేసింగ్.. బెట్టింగుల నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే ఎమోషనల్ యాక్షన్ ఎంటర్ టైనర్ ని సురేందర్ రెడ్డి ప్లాన్ చేశారట. ఇందులో అఖిల్ హార్స్ రైడర్ కం రేసర్ గా కనిపిస్తారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. చాలా కాలానికి అఖిల్ తన పూర్తి ప్రతిభాపాటవాన్ని ప్రదర్శించే అవకాశం ఈ మూవీ ద్వారా కలగనుందని తెలుస్తోంది. అక్కినేని ఎనర్జిటిక్ చియాన్ బాడీ లాంగ్వేజ్ కి తగ్గట్టే ఎంతో జోష్ తో ఉంటుందట ఆ రోల్. ఇప్పటికే అఖిల్ హార్స్ రైడింగ్ ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోలు వీడియోల్ని షేర్ చేయగా అవి వరల్ అయ్యాయి. ఇదంతా ముందస్తు ప్రిపరేషన్ అని అభిమానులు భావించారు. ఇక ఈ మూవీలో అఖిల్ సరసన నటించే నాయిక ఎవరు?అన్నది ఆరా తీస్తే.. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టికి జాక్ పాట్ తగిలిందని తెలిసింది. ఉప్పెన ప్రీరిలీజ్ వేడుకలో మెగాస్టార్ అంతటి వారే కృతిపై ప్రశంసలు కురిపించారు. మంచి భవిష్యత్ ఉన్న నాయిక అని దీవించారు. ఈలోగానే ఇలా అఖిల్ సరసన అవకాశం దక్కించుకోవడం ఆసక్తిని కలిగిస్తోంది. ఇంతకుముందే సుధీర్ బాబుతో ప్రాజెక్టు ఖాయమైంది. దీంతో పాటు మరో మూడు చిత్రాలకు కృతి సంతకాలు చేసేసింది. ఇప్పుడు మరో క్రేజీ మూవీని తన ఖాతాలో వేసుకుని పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారింది.

## ఇష్టమైన డ్రింక్‌తో చిల్ అవుతున్న బుట్టబొమ్మ



టాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరు దక్కించుకున్న పూజా హెగ్డే బ్యాక్ టు బ్యాక్ మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ మరియు రాధేశ్యామ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ రెండు సినిమాలు మాత్రమే కాకుండా తెలుగులో మరో రెండు మూడు చర్చల దశలో ఉన్నాయి. ఇక బాలీవుడ్‌లో ఈమె వరుసగా సినిమాలకు కమిట్ అవుతుంది. హిందీ మరియు తెలుగు సినిమాలతో బిజీ బిజీగా గడిపేస్తున్న ఈ అమ్మడు హైదరాబాద్ మరియు ముంబయిల మధ్య చక్కర్లు కొడుతూ ఉంది. తాజాగా ఈమె ముంబయి విమానాశ్రయంలో మీడియా కెమెరాకు చిక్కింది. తాను వెళ్లవల్సిన ఫ్లైట్ కాస్త ఆలస్యం అవ్వడంతో అక్కడే డ్రింక్ సెక్షన్ లో కూర్చుని తనకు ఇష్టమైన లెమెండ్ రన్ అనే డ్రింక్ తాగుతూ చిల్ అయ్యింది. ఫ్లైట్ ఆలస్యం అవ్వడంతో నాకు ఇష్టమైన లెమెండ్ రన్ ను ఆస్వాదించే సమయం దక్కిందని సోషల్ మీడియ ద్వారా షేర్ చేసింది. స్టైలిష్ సన్ గ్లాసెస్ పెట్టుకోవడంతో పాటు పాయింట్ మరియు షర్ట్ లో పూజా హెగ్డే చాలా స్టైలిష్ గా కనిపించింది. అందమైన ఈ అమ్మడు అలా స్టైల్ గా కూర్చుని తనకు ఇష్టమైన డ్రింక్ తాగుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పూజా హెగ్డే ప్రస్తుతం ఆచార్య సినిమాలో రామ్ చరణ్ కు జోడీగా నటిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ తో పాటు మరి కొన్ని సినిమాలు కూడా ఈ అమ్మడు కమిట్ అవ్వడంతో పాటు కొన్ని షూటింగ్ దశలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

## కొత్త బ్యూటీతో నాగార్జున రొమాన్స్..!



కింగ్ నాగార్జున అప్ కమింగ్ మూవీ 'వైల్డ్ డాగ్'. ఈ చిత్రం షూటింగ్ చాన్నాళ్ల క్రితమే పూర్తయింది. అయితే.. ముందే చేసుకున్న డీల్ వల్ల ఈ చిత్రాన్ని నెట్ ఫ్లిక్స్లో రిలీజ్ చేయాలని నిర్ణయించినట్లు వార్తలొచ్చిన విషయం తెలిసిందే. మరి ఆ విషయం ఎంత వరకు వచ్చిందన్నది ఇంకా క్లారిటీ రాలేదు. ఈ కారణంగానే.. సినిమాకు సంబంధించిన టీజర్ గురించికానీ.. ట్రైలర్ రిలీజ్ డేట్ గురించి కానీ అనౌన్స్ మెంట్ లేదట. ఆ సంగతి మేకర్స్చూసుకుంటారని భావించాడేమో.. నాగ్ మాత్రం తన నెక్ట్స్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాడు. ఇప్పటి వరకు రెండు సినిమాలు లైన్లో ఉన్న విషయం తెలిసిందే. ఇందులో.. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో చేయాల్సిన సినిమా ఒకటి కాగా.. కళ్యాణ్ కృష్ణ డైరెక్షన్ లో తెరకెక్కాల్సిన 'బంగార్రాజు' రెండోది. ఇందులో బంగార్రాజు చిత్రం ఇప్పటిది కాదు. సంవత్సరాల క్రితమే ప్రకటించిన ఈ మూవీ ఇంకా పట్టాలెక్కలేదు. ఇక ప్రవీణ్ సత్తారు ఓ యాక్షన్ థ్రిల్లర్ స్క్రిప్ట్ ను వివరించడంతో నాగ్ ఇంప్రెస్ అయ్యాడు. సినిమా చేసేందుకు పచ్చజెండా కూడా ఊపేశాడు. అయితే.. ఈ రెండు చిత్రాలకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. దీంతో.. ఈ రెండిట్లో ఏది ముందుగా మొదలవుతుందన్న విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. అయితే.. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం.. రేసులో ప్రవీణ సత్తారు ప్రాజెక్ట్ ముందున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు.. ఈ చిత్రంలో హీరోయిన్ ను కూడా ఫిక్స్ చేసినట్టు సమాచారం. అనిఖా సురేంద్రన్ అనే కొత్త బ్యూటీతో నాగ్ రొమాన్స్ చేయబోతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే మలయాళం బ్యూటీ అనిఖాకు స్క్రీన్ టెస్ట్ నిర్వహించిన దర్శకుడు ప్రవీణ్.. ఆమెను ఫైనల్ చేశాడని టాక్. దీనికి నాగ్ కూడా ఓకే చెప్పేశాడని తెలుస్తోంది. దీంతో.. డెబ్యూ హీరోయిన్ తో నాగ్ ఆడిపాడనున్నాడన్నమాట. ఇక బంగారరాజు విషయం చూస్తే.. అందులో కీలక పాత్రలో నాగ చైతన్య కనిపించబోతున్నాడనే ప్రచారం సాగిన విషయం తెలి సిందే. అయితే.. లేటెస్ట్ అప్డేట్ ప్రకా రం.. ఈ చిత్రంలో చైతూ నటించ ట్లేదట. దీంతో.. మరో ప్రధాన నటుడి కోసం సెర్చ్ చేస్తున్నారట మేకర్స్.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989